

RNI NO:TELTEL/ 2023/89546

# సూర్య రేఖ

తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపు ణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలనుకుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది సూర్య రేఖ తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను. ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

సీనియర్లకు ప్రాధాన్యం

సంప్రదించవలసిన నెం : 9397303326

రంగారెడ్డి | సంపుటి : 3 | సంచిక : 211 | పేజీలు : 12 | ఎడిటర్ : ఎం ప్రేమ్‌రాజ్ | మంగళవారం 9 డిసెంబర్ 2025 | వెల : 4/-



## బెంగాల్ ఎలక్షన్స్ కోసమే "వందేమాతరం" స్టంట్

- వందేమాతరం అంటేనే ఓ చరిత్ర అని దేశంలోని కణం కణంలో అది జీవించే ఉంటుంది
- బెంగాల్‌లో త్వరలో జరగనున్న ఎన్నికల కోసమే కేంద్రం ఈ కొత్త స్టంట్ మ్నొదలుపెట్టింది
- వందేమాతరం పై చర్చ పేరుతో దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులపై ఆరోపణలు చేస్తున్నారు.
- కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ



- తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారు
- 2014లో శ్రీమతి సోనియా గాంధీతోపాటు నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైంది
- లక్ష్యం పెద్దదైనా సాధిస్తామనే నమ్మకం ఉంది
- కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ
- పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ
- రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ

హైదరాబాద్

తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 2047కు సరికొత్త లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు సాగుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలన్నదే తమ ఆశయమని ఆయన స్పష్టం చేశారు. ఈ విజన్ డాక్యుమెంట్ రూపకల్పనలో సహకరించిన వారందరికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ ధన్యవాదాలు తెలిపారు. అభివృద్ధికి పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల సూచనలను ఆహ్వానిస్తున్నామన్నారు. దేశ స్వాతంత్ర్యం అనంతరం మన నాయకులు కొత్త రాజ్యాంగాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్తుకు రోడ్ మ్యాప్ వేశారని వివరించారు. అలాగే తాము సైతం తెలంగాణ భవిష్యత్తు కోసం రోడ్ మ్యాప్ రూపొందించాలని అనుకున్నామన్నారు. అందుకు మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తదితరుల నుంచి ఎంతో స్ఫూర్తి పొందామని చెప్పారు. తెలంగాణ ప్రజలు దశాబ్దాలుగా ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడారని గుర్తు చేశారు. 2014లో శ్రీమతి సోనియా గాంధీతోపాటు నాటి ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కల సాకారమైందని తెలిపారు. భారతదేశంలో యువ రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని చెప్పారు. రానున్న పదేళ్లలో తెలంగాణను దేశంలోనే అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా, ప్రపంచంలోనే ఉన్నత రాష్ట్రంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశానికి స్వాతంత్రం సిద్ధించి.. 2047లో వంద సంవత్సరాలు పూర్తి చేసుకుంటుందని.. నాటికి మనం ఏం సాధించామో చెప్పాలని నిపుణులను - మిగతా3లో



## వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది!

- తొలి రైలు నడిచేది ఈ మార్గంలోనే..!
- ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి
- తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ-పాట్నా మార్గంలో నడువనున్నది
- ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి



## జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు

- వందేమాతరంపై చర్చలో మోదీ
- కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దురదృష్టకరం
- జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారు
- గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చు

# తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోంది


- వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోంది
- రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం
- తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి
- మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నాం



హైదరాబాద్

నిర్దేశించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా తెలంగాణ ముందుకెళ్తోందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వెల్లడించారు. సోమవారం ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ వర్మ మాట్లాడుతూ.. వికసిత్ భారత్ దిశగా తెలంగాణ రైజింగ్ కొనసాగుతోందన్నారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మారాలనేది తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని పేర్కొన్నారు. మహిళా రైతులను పలు విధాలుగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. బస్సుల నిర్వహణ కూడా మహిళా సంఘాలకు ఇచ్చామని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. తెలంగాణలో స్థిరమైన, - మిగతా3లో

## చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు



- అమెరికాకు భారీగా పడిపోయిన చైనా ఎగుమతులు
- యూరప్, ఆస్ట్రేలియాకు గణనీయంగా పెరిగిన ఎగుమతులు
- చైనాపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఫ్రాన్స్ హెచ్చరిక

# బిల్డప్ బాబాయ్ రేవంత్ రెడ్డి.. ఏం మాట్లాడినా అబద్ధమే

- ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు
- రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు
- ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు
- రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?
- ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది
- సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు



హైదరాబాద్

రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్ అని, ఆయన ఏం మాట్లాడినా అబద్ధమే అంటూ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. రెండేండ్ల పాలనలో దోపిడీ తప్ప పారదర్శక లేదని, ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ చేసిందేమీ లేదని మండిపడ్డారు. ముఖ్యమంత్రిది ప్రైవేట్ లిమిటెడ్ పాలన అని, తన రెండేండ్ల పాలనలో చేసింది ఒక్కటైనా చెప్పగలడా అని ప్రశ్నించారు. ప్రజాభవన్‌ను జల్సాలకు, విందులు, వినోదాలకు ప్రజాభవన్‌ను కేరాఫ్‌గా మార్చారు అంటూ ఘాటు విమర్శలు చేశారు. పార్టీ నేతలతో కలిసి రేవంత్ రెండేండ్ల పాలనపై తెలంగాణ భవన్‌లో హరీశ్ రావు మీడియాతో మాట్లాడారు. 'రేవంత్ పాలనలో రెండేళ్లుగా దోపిడీ తప్ప పారదర్శకత లేదు. ఆత్మస్తుతి, పరనింద తప్ప రేవంత్ రెండేండ్లలో చేసిందేమీ లేదు. - మిగతా3లో



## శీతాకాల విడిది హైదరాబాద్‌కు రాష్ట్రపతి

- ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము విడిది చేయనున్నార
- సాంప్రదాయంలో భాగంగా ప్రతి సంవత్సరంలో డిసెంబర్ నెలలో శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్‌లో బస చేస్తారు.

# వందే భారత్ స్లీపర్ వచ్చేస్తోంది!

భారతీయ రైల్వే దేశవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను తీసుకువచ్చింది. దేశవ్యాప్తంగా వివిధ నగరాల మధ్య ఈ సెమీ హైస్పీడ్ రైళ్లు దూసుకెళ్తున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ వెర్షన్‌ను సైతం పట్టాలెక్కించబోతున్నది. ఈ రైలు సుదూర ప్రాంతాలకు రాకపోకలు సాగించే ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని అందించనున్నాయి. తేజస్ రైలు తరహాలో వేగంగా.. రాజధాని రైలు లాంటి సౌకర్యాలు కలిగిన తొలిరైలు ఢిల్లీ-పాట్నా మార్గంలో నడువనున్నది. డిసెంబర్ చివరి నాటికి ఈ రైలు రాకపోకలు సాగించే అవకాశాలున్నాయి. ఈ రైలు ప్రారంభోత్సవానికి సంబంధించిన పనులన్నీ తుది దశలో ఉన్నాయి. ఈ రైలును ప్రారంభోత్సవం కోసం ప్రయాణికులు సైతం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. నివేదిక ప్రకారం.. బెంగళూరులోని బీఈఎంఎల్, భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో తయారవుతున్న ఈ వందే భారత్ స్లీపర్ రెండు రేక్‌లలో ఒకటి ఇప్పటికే పూర్తయ్యింది. తొలి రేక్ డిసెంబర్ 12న ఉత్తర రైల్వేకు బయలుదేరుతుంది. ఆ తర్వాత ఢిల్లీ-పాట్నా మార్గంలో ట్రయల్ రన్ నిర్వహించనున్నారు. ఈ రైలులో 16 కోచ్‌లు 827 బెర్త్‌లో ఉంటాయి. ఇందులో 611 థర్డ్ ఏసీ, 188 సెకండ్ ఏసీ, 24 ఫస్ట్ ఏసీ బెర్తులు ఉంటాయి. ఈ రైలును అత్యాధునిక సౌకర్యాలతో తీర్చిదిద్దారు. రైలులో ఆటోమేటిక్ డోర్లు, బయో టాయిలెట్స్, సీసీటీవీ కెమెరాలు, వ్యక్తిగత రీడింగ్ లైట్లు, ప్రీమియం క్వాలిటీతో సౌకర్యవంతమైన ఇంటీరియర్ ఉంటుంది. ఈ రైలు గంటకు గరిష్టంగా 160




కిలోమీటర్ల వేగంతో నడిచేలా రూపొందించారు. ఇందులో కవచ్ సిస్టమ్, క్రాష్ రెసిస్టెంట్ స్ట్రక్చర్ వంటి అధునాతన భద్రత టెక్నాలజీ అమర్చారు. అవసరమైతే కోచ్ సంఖ్యను 24కు పెంచనున్నారు. ఢిల్లీ-రాజేంద్రనగర్ మార్గంలో తేజస్ మార్గంలో నడపాలని రైల్వేశాఖ నిర్ణయించింది. వారంలో ఆరు రోజులు రాకపోకలు సాగిస్తుంది. రైలు సాయంత్రం పట్నా రాజేంద్రనగర్ టెర్మినల్ నుంచి సాయంత్రం బయలుదేరి ఉదయం ఢిల్లీకి చేరుకుంటుంది. తిరిగి తేజస్ రైలు తరహాలోనే నడుస్తుంది. నెలాఖరు నాటికి వందే భారత్ స్లీపర్ రైలును రెగ్యులర్‌గా నడిపేందుకు సన్నాహాలు చేస్తున్నట్లుగా దానాపూర్ డివిజన్ ధ్రువీకరించింది.

# జిన్నా వ్యతిరేకిస్తే నెహ్రూ సమర్థించారు

**న్యూఢిల్లీ:** వందేమాతరం గీతానికి కాంగ్రెస్ పార్టీ, జవహర్ లాల్ నెహ్రూ 'అన్యాయం' చేశారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జాతీయ గీతం విషయంలో కాంగ్రెస్ పార్టీ రాజీపడితే, మాజీ ప్రధాని నెహ్రూ వందేమాతర గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అన్నారని తెలిపారు. వందేమాతర గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారంనాడు పార్లమెంటులో జరిగిన ప్రత్యేక చర్చను మోదీ ప్రారంభించారు. వందేమాతర గీతానికి ఉన్న ఘన చరిత్ర, వలసపాలనకు వ్యతిరేకంగా వందేమాతర గీతం ప్రజల్లో రగిలించిన దేశభక్తి స్ఫూర్తిని వివరించారు.

కాంగ్రెస్ పార్టీ ముస్లింలీగ్‌కు దాసోహం అనడం, వందేమాతర గీతాన్ని ముక్కలు చేయాలని నిర్ణయించడం దేశ దురదృష్టమని ప్రధాని ఈ సందర్భంగా అన్నారు. జిన్నా నిరసనకు దిగడంతో సుభాష్ చంద్రబోస్‌కు నెహ్రూ లేఖ రాశారని, గీతంలోని కొన్ని భాగాలు ముస్లింలకు నచ్చకపోవచ్చని అందులో పేర్కొన్నారని,



గీతాన్ని సమీక్షించాలని కోరారని వివరించారు. వందేమాతరం రాసిన వేళ భారతదేశం బానిసత్వంలో ఉందని, 100 ఏళ్లు పూర్తయిన వేళ భారత్ రాజ్యాంగం గొంతు నొక్కేశారని, 1975లో ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని మోదీ గుర్తుచేశారు. దేశభక్తులను జైళ్లలోకి నెట్టేశారని అన్నారు. భారతదేశ చరిత్రలో ఎమర్జెన్సీ ఒక చీకటి అధ్యాయమని పేర్కొన్నారు. వందేమాతర గీతం గొప్పతనాన్ని పునరుద్ధించుకునే గొప్ప అవకాశం ఇప్పుడు వచ్చిందని చెప్పారు. ఈ అవకాశాన్ని వదులుకోరాదని సూచించారు. బ్రిటిష్ వారు 1905లో బెంగాల్‌ను విభజించినప్పుడు వందేమాతరం ఒక ఆయుధంలా బలంగా నిలబడి ఐక్యతా స్ఫూర్తిని రగిల్చిందని మోదీ చెప్పారు. విభజించి పాలించాలనే విధానాన్ని బ్రిటిషర్లు అవలంభించినప్పుడు బెంగాల్ మేథో శక్తి దేశానికి మార్గదర్శకం చేసిందని అన్నారు. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతర గీతానికి పునర్వైభవం రావాలని, ఇవాల్టి చర్చలు భవిష్యత్ తరానికి స్ఫూర్తి కావాలని, 2047 వికసిత్ భారత్ నెరవేరాలంటే వందేమాతరం స్ఫూర్తి అవసరమని ప్రధాని ఉద్బోధించారు.

# కర్ణాటక సీఎం సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇచ్చింది . 2023లో వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నికను సవాల్ చేస్తూ కె శంకర అనే వ్యక్తి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఆ పిటిషన్‌కు సమాధానం ఇవ్వాలని సిద్ధరామయ్యను ఆదేశిస్తూ కోర్టు ఇవాళ నోటీసులు జారీచేసింది. కాగా 1951 ప్రజాప్రాతినిధ్య చట్టంలోని నిబంధన ప్రకారం సిద్ధరామయ్య అవినీతి కార్యకలాపాలకు పాల్పడ్డారని, వరుణ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఆయన ఎన్నిక చెల్లదని ప్రకటించాలని పిటిషనర్ కర్ణాటక హైకోర్టును ఆశ్రయించారు. అయితే ఆ అభ్యర్థనను హైకోర్టు తిరస్కరిం చింది. దాంతో పిటిషనర్ సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు ఇవాళ సిద్ధరామయ్యకు నోటీసులు జారీచేసింది. ఒకవైపు కర్ణాటకలో సీఎం మార్పుపై ఊహాగానాలు తీవ్ర స్థాయిలో చక్కర్లు కొడుతున్న వేళ సిద్ధరామయ్యకు సుప్రీంకోర్టు నోటీసులు ఇవ్వడం చర్చనీయాంశమైంది. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో డీకే శివకుమార్‌కు ఆర్థిక నేరాల విభాగం నోటీసులు జారీచేసింది. ఆర్థిక విషయాలు, లావాదేవీలపై శివకుమార్ వివరణ కోరుతూ %జూాఔ% నోటీసులు ఇచ్చింది.



## గోవా ప్రమాదం: తొలిసారి స్పందించిన నైట్‌క్లబ్

**గోవా:** గోవాలోని నార్త్ గోవా నైట్‌క్లబ్ 'బిర్చ్ బై రోమియో లేన్'లో జరిగిన ఘోర అగ్నిప్రమాదం దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ విషాద ఘటనలో 25 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదం జరిగిన అనంతరం క్లబ్ యజమాని సౌరభ్ లూత్రా పరారీలో ఉన్నాడు. పోలీసులు అతని కోసం గాలిస్తున్నారు.



తాజాగా క్లబ్ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. జరిగిన ప్రాణనష్టంపై తాము తీవ్రంగా చలించిపోయామని విచారం వ్యక్తం చేస్తూ, మృతుల కుటుంబాలకు, గాయపడిన వారికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీనిచ్చింది. కాగా క్లబ్ వ్యవహారాలను చూస్తున్న మేనేజర్ భరత్‌ను పోలీసులు ఇప్పటికే అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తర్వాత, లూత్రా అదృశ్యం చర్చనీయాం శమైంది. భారతదేశం అంతటా 50 రెస్టారెంట్లను నెలకొల్పాలని లక్ష్యంగా పెట్టుకున్న లూత్రా, 'రోమియో లేన్', 'బిర్చ్ అండ్ మామాస్ బుయోయి'కి ఛైర్మన్‌గా వ్యవహరిస్తు?న్నారు. కాగా గోవాకు చెందిన సామాజిక కార్యకర్త తాహిర్ నోరోన్హా మాట్లాడుతూ లూత్రా.. గోవాకు అరుదుగా వస్తుంటాడని, చట్టపరమైన చర్యలకు దూరంగా ఉంటూ, అన్నింటికీ తన ప్రతినిధులను పంపుతాడన్నారు. క్లబ్ సిబ్బంది మాట్లాడుతూ లూత్రా నెలకు ఒకసారి మాత్రమే క్లబ్‌ను సందర్శిస్తారని, ఉద్యోగులతో అరుదుగా మాట్లాడతారని తెలిపారు. పరారీలో ఉన్న లూత్రో కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో సుమారు 100 నుండి 200 మంది డ్యాన్స్ ఫ్లోర్‌లో ఉన్నారని సమాచారం. మంటలు చుట్టుముట్టడంతో, ప్రాణాలను కాపాడుకోవడానికి కొందరు వంటగదివైపునకు పరుగెత్తారు. అక్కడే వారు సిబ్బందితో పాటు చిక్కుకుపోయారు. కాగా గోవా పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. యజమాని సౌరభ్ లూత్రాను, అతని సోదరులను పట్టుకునే ప్రయత్నాలను ముమ్మరం చేశారు. ఈ క్రమంలో లూత్రా కోసం దేశవ్యాప్తంగా లుక్ అవుట్ నోటీసు జారీ చేశారు. అగ్నిప్రమాదానికి దారితీసిన సంఘటనల పూర్తి క్రమాన్ని, భద్రతా ఉల్లంఘనలను అధికారులు పరిశీలిస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో క్లబ్‌లో సరైన నిష్క్రమణ మార్గాలు లేకపోవడం, ఫైర్ సేఫ్టీ ప్రమాణాలు పాటించకపోవడం తదితర అంశాలపై అధికారులు దృష్టి సారించారు.

## ప్రధాని దేశ చరిత్రను వక్రీకరించి తిరగరాసేందుకు ప్రయత్నించారు గౌరవ్ గొగోయ్



ప్రధాని నరేంద్రమోదీపై ప్రతిపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. లోక్‌సభలో వందేమాతరంపై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ చేసిన వ్యాఖ్యలను.. లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష ఉప నాయకుడు గౌరవ్ గొగోయ్ తప్పుపట్టారు. వందేమాతరం పై చర్చ సందర్భంగా ప్రధాని దేశ చరిత్రను వక్రీకరించి తిరగరాసేందుకు ప్రయత్నించారని మండిపడ్డారు. బీజేపీ ఎంత ప్రయత్నించినా నెహ్రూ వారసత్వాన్ని అడ్డుకోలేదని గౌరవ్ గొగోయ్ వ్యాఖ్యానించారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతను ఇచ్చింది, ఆ గేయానికి జాతీయ గేయం హెూదాను కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని ఆయన గుర్తుచేశారు. ఏ అంశంపై మాట్లాడినా దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరును, కాంగ్రెస్ పార్టీ పేరును ప్రస్తావించడం ప్రధాని మోదీకి అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సింధూర్‌పై చర్చ సందర్భంగా ప్రధాని ప్రసంగిస్తూ నెహ్రూ పేరును 14 సార్లు, కాంగ్రెస పార్టీ పేరును 50 సార్లు ప్రస్తావించారని గొగోయ్ తెలిపారు. అదేవిధంగా 75వ రాజ్యాంగ దినోత్సవరం సందర్భంగా కూడా ప్రధాని మాట్లాడుతూ.. నెహ్రూ పేరును 10 సార్లు, కాంగ్రెస్ పేరును 26 సార్లు ప్రస్తావించారని చెప్పారు. వందేమాతరం గేయానికి ప్రాముఖ్యతనిచ్చిన పార్టీ ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు.


## బెంగాల్ ఎలక్షన్స్ కోసమే "వందేమాతరం" స్టంట్



**ఢిల్లీ:** పార్లమెంట్ లో వందేమాతరంపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడారు. దేశంలోని ఎన్నికల సంస్కరణలపై చర్చ పెట్టకుండా దాని నుంచి దృష్టి మరల్చాడానికే కేంద్ర ప్రభుత్వం వందేమాతరంపై చర్చ పేరుతో కొత్త కార్యక్రమం ప్రారంభించిందని ఆరోపించారు. వందేమాతరం అంటేనే ఓ చరిత్ర అని దేశంలోని కణం కణంలో అది జీవించే ఉంటుందని ఆమె అన్నారు. బెంగాల్‌లో త్వరలో జరగునున్న ఎన్నికల కోసమే కేంద్రం ఈ కొత్త స్టంట్ మ్మొదలుపెట్టిందన్నారు. వందేమాతరం పై చర్చ పేరుతో దేశం కోసం పోరాటం చేసిన స్వాతంత్ర్య సమర యోధులపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. బీజేపీ ఎప్పుడు ప్రజలకు గతమే చూపిస్తుందని భవిష్యత్తు ఆ పార్టీ చూడదని ప్రజలను చూడనివ్వదని దుయ్యబట్టారు. మోదీకి మాటలు ఎక్కువ చేతలు తక్కువని, డైవర్ట్ పాలిటిక్స్ చేయడం బీజేపీకి వెన్నెతో పెట్టిన విద్య అన్నారు. మాజీ ప్రధాని నెహ్రూని విమర్శిస్తున్నారని ఆయన దేశం కోసం 12 ఏళ్లు జైలులో ఉన్నారని ప్రియాంక అన్నారు. ఒకవేళ ఆయన ఇస్రోను ప్రారంభించకపోతే మంగళయాన్ యాత్ర జరిగేదా అని ప్రశ్నించారు. నెహ్రూ ఎయిమ్స్ ను ఏర్పాటు చేయకపోతే కరోనా వైరస్ ను ధీటుగా ఎదుర్కొనే వాళ్లమా అని అడిగారు. ప్రస్తుతం ఉన్న సమస్యలను వదిలేసి వందేమాతరం పై చర్చ జరుపుతున్నట్లుగా ప్రత్యేకంగా మాజీ ప్రధాని నెహ్రూపై చర్చ జరుపుదామని ప్రియాంక గాంధీ పార్లమెంటులో మాట్లాడారు. వందేమాతరం 150 ఏళ్ల వేడుక సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ముస్లింలకు నచ్చదనే కారణంగా వందేమాతరాన్ని వ్యతిరేకించడంలో జవహర్ లాల్ నెహ్రూ, జిన్నాను అనుసరించాడన్నారు. 1937లో ముస్లిం లీగ్ వందేమాతర గీతానికి వ్యతిరేకంగా ప్రచారం చేపట్టిందని తెలిపారు. అయితే దానిని వ్యతిరేకించాల్సింది పోయి వారి నిరసనలకు తలొగ్గి వందేమాతరం గీతం నుంచి కొన్ని పంక్తులను జవహర్ లాల్ నెహ్రూ తొలగించారని మోదీ అన్నారు. దీంతో ప్రధానిపై ప్రియాంక గాంధీ విమర్శలు చేశారు.

## చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు

అమెరికాతో వాణిజ్య యుద్ధం కొనసాగుతున్నప్పటికీ చైనా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశ వార్షిక వాణిజ్య మిగులు చరిత్రలో తొలిసారిగా 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. అమెరికాకు ఎగుమతులు భారీగా పడిపోయినప్పటికీ, ఇతర దేశాలకు రికార్డు



స్థాయిలో ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా చైనా ఈ ఘనత సాధించింది. చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ ఈరోజు విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది తొలి 11 నెలల్లో చైనా వాణిజ్య మిగులు 1.08 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఒక్క నవంబర్‌లోనే ఎగుమతులు గతేడాదితో పోలిస్తే 5.9 శాతం పెరిగాయి. ఇదే సమయంలో అమెరికాకు ఎగుమతులు 28.6 శాతం తగ్గి 33.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక విధించిన భారీ టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌కు గండిపడింది. అయితే, చైనా ఎగుమతిదారులు యూరోపియన్ యూనియన్, ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టి సారించి ఈ నష్టాన్ని అధిగమించారు. నవంబర్‌లో యూరోపియన్ యూనియన్‌కు ఎగుమతులు 14.8 శాతం పెరగగా, ఆస్ట్రేలియాకు 35.8 శాతం వృద్ధి నమోదైంది. అయితే, చైనా భారీ వాణిజ్య మిగులుపై పశ్చిమ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వాణిజ్య అసమతుల్యతను సరిదిద్దకపోతే అమెరికా బాటలోనే యూరప్ కూడా టారిఫ్‌లు విధించాల్సి వస్తుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తాజాగా చైనాను హెచ్చరించారు. మరోవైపు, చైనాలో ఆస్తి రంగ సంక్షోభం, బలహీనమైన దేశీయ డిమాండ్ కారణంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పెరిగిన ఎగుమతులు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారాయి.

## ఇండిగో : రూ. 827 కోట్లు రీఫండ్, సగం బ్యాగులు వాపసు



**న్యూఢిల్లీ:** భారతదేశంలోని అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో, భారీ విమానాల రద్దు, నియంత్రణ చర్యలు లాంటి సంక్షోభంతో కొట్టుమిట్టాడుతోంది. వందలాది విమానాలను రద్దు చేసిన అనేకమంది ప్యాసెంజర్లను చెప్పరాని ఇక్కట్ల పాలు చేసింది. ప్రయాణీకులకు రద్దు చేసిన టికెట్ల ఫీజును పూర్తిగా వాపసు చేయడంతోపాటు, వారి లగేజీని సురక్షితంగా అందించాల్సిన బాధ్యత కూడా ఇండిగోదేనని విమానయాన శాఖ స్పష్టం చేసింది. లేని పక్షంలో నియంత్రణ సంస్థ చర్యలకు సిద్ధంగా ఉండాలని ప్రకటించింది. ఈ పరిణామాలతో దిగి వచ్చిన ఇండిగో ప్రయాణీకులకు బహిరంగ క్షమాపణ చెప్పడంతో పాటు, సంబంధిత చర్యకు ఉపక్రమించింది. ఈ క్రమంలో రూ.827 కోట్ల విలువైన టిక్కెట్లను తిరిగి చెల్లించిందని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు 2 వారాల్లో రూ.827 కోట్లు ఇండిగో తిరిగి చెల్లించింది. అలాగే 9,000 బ్యాగుల్లో 4,500 తిరిగి ఇచ్చింది. నవంబర్ 21, డిసెంబర్ 7 మధ్య క్యాన్సిల్ 9,55,591 టిక్కెట్ల సొమ్మును తిరిగి చెల్లించినట్లు అధికారులు తెలిపారు. డిసెంబర్ 1-7తేదీల మధ్య రూ.569 కోట్ల విలువైన దాదాపు ఆరు లక్షల టిక్కెట్ల రద్దు సొమ్మును తిరిగి చెల్లించినట్లు వారు తెలిపారు. 9వేల బ్యాగుల్లో దాదాపు 4,500 కూడా వినియోగదారులకు డెలివరీ చేశారు. రాబోయే 36 గంటల్లో బ్యాలెన్స్ బ్యాగులను డెలివరీ చేయనున్నట్టు పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. సోమవారం 138 గమ్యస్థానాలకు గాను 137 విమానాలకు 1,802 విమానాలను నడపాలని యోచిస్తోంది.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ

-మొదటిపేజీ తరువాయి

కోరినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఆ సమయంలోనే తెలంగాణ రైజింగ్-2047 దార్శనికతకు బీజం పడిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. మనమేదైనా గొప్పగా చేయాలని భావించినప్పుడు తెలంగాణ సంస్కృతిలో ముందుగా దేవుళ్ల ఆశీర్వాదం తీసుకుంటాం%ొ% ప్రజల మద్దతు కోరుతామన్నారు. భవిష్యత్తు కోసం మన కలలు నెరవేర్చుకోవడానికి ప్రజల ఆలోచనలు, అంచనాలు తెలుసుకున్నామన్నారు. అందుకు అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్, నీతి ఆయోగ్ నిపుణుల సహాయం తీసుకున్నామన్నారు.

**అదృష్టంగా భావిస్తున్నా: సీఎం రేవంత్**

ఈ గ్లోబల్ సమ్మిట్‌కు అన్ని రంగాలకు చెందిన ప్రతినిధులు రావడం మన అదృష్టంగా భావిస్తున్నామన్నారు. వ్యాపార వేత్తలు, కార్పొరేట్ దిగ్గజాలు, విధాన నిర్ణేతలు, దౌత్యవేత్తలు, ప్రభుత్వ అధికారులతోపాటు వివిధ రంగాలకు చెందిన నిపుణులకు సీఎం రేవంత్ ధన్యవాదాలు చెప్పారు. ఈ సమ్మిట్‌లో మీ సూచనలు, సలహాలు, అభిప్రాయాలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

**అపారమైన అవకాశాలు..**

తెలంగాణలో అపారమైన అవకాశాలు ఉన్నాయని వివరించారు. మంచి సానుకూల వాతావరణం కూడా ఉందన్నారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న రాష్ట్రాన్ని.. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని తాము సంకల్పించామని చెప్పారు. దేశంలో తెలంగాణ దాదాపు 2.9% జనాభా కలిగి ఉందని గుర్తు చేశారు. దేశ జీడీపీలో తెలంగాణ నుంచి దాదాపు 5% వాటాను అందిస్తున్నామని స్పష్టం చేశారు. 2047 నాటికి




భారత దేశ జీడీపీలో 10 శాతం వాటాను తెలంగాణ నుంచి అందించాలన్నది తమ లక్ష్యమని ధీమా వ్యక్తం చేశారు.

**మూడు భాగాలుగా..**

సేవారంగం, తయారీ రంగం, వ్యవసాయ రంగం.. ఇలా తెలంగాణను మూడు భాగాలుగా విభజించి.. ప్రాంతాల వారీగా అభివృద్ధి లక్ష్యాలను నిర్ధేశించుకున్నామని వివరించారు. ఇలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్న రాష్ట్రాల్లో తెలంగాణ దేశంలోనే మొట్టమొదటిదని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అందుకోసం కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ రూరల్ అగ్రికల్చర్ రీజియన్ ఎకానమీ మోడల్స్ నిర్దేశించామని చెప్పారు.

**తాము సైతం అదే నమూనా..**

ఈ సందర్భంగా చైనాలోని గ్వాంగ్-డాంగ్ ప్రావిన్స్ సాధించిన అభివృద్ధి గురించి సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. చైనాలోనే ఈ ప్రావిన్స్ అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అని తెలిపారు. 20 ఏళ్లలో వారు ప్రపంచంలోనే అత్యధిక పెట్టుబడులతో పాటు వృద్ధి రేటు సాధించారని వివరించారు. తెలంగాణలో సైతం తాము అదే నమూనాను అనుసరించాలని భావిస్తున్నామని చెప్పారు. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ దేశాల నుంచి తామేంతో ప్రేరణ పొందామన్నారు. ప్రస్తుతం ఆయా దేశాలతో తాము పోటీ పడాలనుకుంటున్నామని తెలిపారు. ఈ తెలంగాణ రైజింగ్ ప్రయాణంలో సహకరించడానికి, పెట్టుబడి పెట్టడానికి, తమకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆకాంక్షిస్తూ మీ అందరినీ ఆహ్వానించామన్నారు.

**బలంగా విశ్వసిస్తున్నా: సీఎం రేవంత్ రెడ్డి**

ఈ విజన్ కష్టంగా అనిపించవచ్చు.. కానీ ఆ విజన్‌ను సాధించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విషయంలో తమ టీమ్‌కు తాను చెప్పేదొక్కటేనన్నారు. కష్టంగా ఉంటే..వెంటనే చేపడుదాం. అసాధ్యం అని అనుకుంటే.. వారికి కొంత గడువు ఇస్తానని పేర్కొన్నారు. ఇవాళ తాను నిన్నటి కంటే ఎక్కువ విశ్వాసంతో, నమ్మకంతో ఉన్నానన్నారు. నిన్నటిది ఒక కల, ఒక ప్రణాళిక ఇవాళ మీరందరూ తమతో చేరారని.. ఈ ప్రయాణంలో భాగస్వాము లుగా ఉండాలని ఆశిస్తున్నామన్నారు. మీ అందరి మద్దతుతో తెలంగాణ రైజింగ్ లక్ష్యాలన్నింటినీ సాధించగలమని బలంగా విశ్వసిస్తున్నా నన్నారు. ఈ తెలంగాణ రైజింగ్ నిరంతర ప్రక్రియ.. %జశీఎవ ఖఅఐ యశీఱఅ్‌ష్ట్రవ తీఱంవ%.. అంటూ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తూ.. తన ప్రసంగాన్ని ముగించారు.

**ముగిసిన ఆరంభ వేడుకలు..**

సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం ఈ సమ్మిట్ ప్రారంభ వేడుకలు ముగిశాయి. ఆనంతరం వివిధ రంగాలపై సదస్సులు ప్రారంభమైనాయి. సెమీకండక్టర్ రంగంపై చర్చలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. విద్యా రంగంలో గ్లోబల్ సెంటర్‌గా తెలంగాణ చర్చ గోష్టిలో మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొన్నారు.

# పెన్షన్ కోసం లంచాలు...

**అదిలాబాద్ :** ఆసరా కోసం దివ్యాంగుల సంఘం నాయకులను సంప్రదిస్తే సాయం చేయాల్సిన నేతలే చేతివాటం ప్రదర్శిస్తూ అందినంత దోపిడీ చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తున్నాయిదివ్యాంగుల హక్కుల కోసం సంఘాన్ని ఏర్పాటు కొందరు లీడర్లు సంఘం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అమాయక దివ్యాంగులను బురి డీ కొట్టించి ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో మోసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. నిర్మల్ జిల్లాలోని నిర్మల్, బైంసా , ఖానాపూర్ మున్సిపాలిటీలతోపాటు 18 మం డలాల్లో సుమారు 18,856 మంది దివ్యాంగులు ఉండగా అందులో 10,548 దివ్యాం గులు ప్రభుత్వం పెన్షన్ వస్తుంది. దివ్యాంగుల సంక్షేమం వారి హక్కుల సాధనకు జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ సంఘాలను కొందరు నేతలు ఏర్పాటు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. జిల్లాలో మొత్తం 11 సంఘాలు ఉండగా ఏడు సంఘాలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు దివ్యాంగుల సంక్షే మం కోసం పాటుపడుతున్నామంటూ గొప్ప లు చెప్పుకొని సంక్షేమం పేరుతో అక్రమవస్తులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తు న్నాయి.ప్రతినెల సమావేశాలు నిర్వహించుకుంటూ ప్రెస్ నోట్లను రిలీజ్ చేస్తూ తమ సం ఘం దివ్యాంగుల కోసం కృషి చేస్తుందని ఆర్భాటాలు బాటలు చెప్పిన నాయకులు అమాయక దివ్యాంగుల అవసరాలను ఆసరా గా చేసుకుని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను తాము చెప్పిన వారికే పథకాలు వర్తి స్తాయని నమ్మబలికి వారి వద్ద నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈనెల 3న జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో మంజులాపూర్‌కు చెందిన పోశవ్వ దివ్యాంగుల సంఘంలో పనిచేస్తున్న శివ అనే వ్యక్తిని పింఛన్ కోసం 7000 వసూ లు చేయగా పెన్షన్ రాకపోవడంతో కాలర్ పట్టి నిలదీసిం ది. లోకేశ్వరం మండలం ధర్మవరం చెందిన ఓ కుటుంబం ట్రై సైకిల్ కోసం పది వేలు లంచం అడిగినట్టు ఆరోపించింది. సారంగాపూర్ మండలంలోని పారమూరుకు చెందిన దంపతులకు పెన్షన్ కోసం ఓ వ్యక్తికి రూ.5000 ఇవ్వగా రెండేళ్ల నుంచి పెన్షన్ మంజూరు కాలేదు.నిర్మల్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ఏర్పడ్డ సంఘాలు కొందరు నేతలు సంఘం పేరుతో అమాయక దివ్యాంగులను సంక్షేమ పథకాల పేరుతో అక్రమ వాసులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ప్రతినెల 3,016 పెన్షన్ ఇవ్వడం దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలైన రేషన్ కార్డులు ఇండ్ల స్థలా లు ఇండ్లు డబుల్ బెడ్ రూములు స్వయం ఉపాధి పథకాలు వినికిడి యంత్రాలు రైస్ సైకి ల్లు చదువుకునే వారికి నగదు ప్రోత్సాహం దివ్యాంగులైన పెళ్లి చేసుకునే వారికి రెండు లక్ష ల ఆర్థిక సాయం. బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ తదిత ర పథకాలను అమలు చేస్తుంది.దివ్యాంగుల చట్టం ప్రకారం ప్రతి పథకంలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తోంది. దివ్యాంగుల సదర సర్టిఫికెట్ కో సం దివ్యాంగులైన వారు ఆధార్ కార్డుతో మీ సేవ కేంద్రంలో స్లాట్ బుకింగ్ చేసుకొని




ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపుకు హాజరైతే వైద్యుల పరీక్ష అనంతరం అంగవైకల్యం సర్టిఫికెట్ జారీ అవుతుంది. ఇది ఎవరు పోయిన సాధారణంగా జరిగే కార్యక్రమం. కొందరు సంఘ నాయకులు తాము చెప్తేనే స్లాట్ బుకింగ్ అయితదని డాక్ట ర్ సర్టిఫికెట్ ఇస్తారని పెన్షన్ కూడా ఆన్లైన్లో తాము చెప్పిన పేర్లే ఎంట్రీ అవుతాయని నమ్మబలికి పది వేల నుంచి 15 వేల వరకు వసూలు చేస్తున్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ స్థలాలు ఉచిత డబ్బులు బెడ్ రూమ్ ప్రభుత్వ దివ్యాంగుల లోన్లు వెనికిడి పరికరా లు రైస్ సైకిల్లు ప్రభుత్వం దివ్యాంగులకు ఏ పథకం అమలు చేయాలని తమ సంఘం సిఫార్సు చేసిన వ్యక్తులకే మంజూరవుతాయని అమాయక దివ్యాంగులను నమ్మించి వారి వద్ద ఆ పనిని బట్టి ఐదు వేల నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నారు. దివ్యాంగులు కార్యాలను చుట్టూ తిరిగి పరిస్థితి లేకపోవడం తో సంఘాల నేతలకు పనులను అప్పగిస్తున్నారు.కొందరు లీడర్లు అయితే సదరన్ క్యాంపుల్లో వైద్యులు అక్కడ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి తప్పుడు దృవీకరణ పత్రాలు జారీ చేయించి వారి వద్ద నుంచి రూ.30 వేల నుంచి 40,000 వరకు వసూలు చేస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. అయితే దివ్యాంగులు ప్రభుత్వ నిబంధనల అర్హతలు ఉన్నవా రికి ఎవరి ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు అందుతుండగా వాటిని తామే మం జూరు చేయించామని చెబుతూ మిగతా వారి ని బుట్టలు వేసుకుంటున్నారు.ఒక సంఘం వారితో పని జరగకపోతే మరో సంఘాన్ని ఆశ్రయిస్తున్నారు అక్కడ కూడా ఇదే పరిస్థితి తలుచుతోంది. ఓ మహిళ ప్రభుత్వ పెన్షన్ కో సం దివ్యాంగుల సర్టిఫికెట్ తీసుకున్నందుకు మూడు సంఘాల ముఖ్య నాయకులకు సుమారు రూ.18000 డబ్బులు ఇచ్చిన ఇంతవరకు పని జరగలేదని సమావేశంలోనే ఆవేద న వ్యక్తం చేసింది.ఇదంతా నిర్మల్ జిల్లాలో బహిరంగ గా జరుగుతున్న తతంగం అయినప్పటికీ దివ్యాంగుల వైద్యుల సంక్షేమ శాఖ పట్టించుకోకపోగా, సంఘ నేతలను సమావేశాల్లో కుర్చీలో కూర్చోబెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. ప్రతినెలా సమావేశాలు అంటూ సభ్యత్వం పేరుతో కొన్ని సంఘాలు రూ.100 వసూలు చేసి ఆ పైసలను సొంతగా వాడుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.నిర్మల్ జిల్లాలో కొన్ని దివ్యాంగుల సంక్షేమ సంఘాల నేతలు అక్రమ వాసులపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. దివ్యాంగుల సంక్షేమానికి నిర్మల్ జిల్లా లో జిల్లా వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ పనిచేస్తుంది.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల అమ ల్లో చైతన్యం కల్పించాలి. సదరం స్లాట్ బుకింగ్ వైద్య పరీక్షల విభాగంలో పారదర్శకత పాటించాలి. సంఘ నేతలు సిఫార్సు చేస్తే వాస్తవాలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వారికి ఆ పథకం వర్తించే విధంగా చూడాలి.అక్రమల వసూళ్లకు పాల్పడుతున్న నేతలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే విచారణ జరిపి ఆధారాలు లభిస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటే మిగతా వారికి భయం ఉంటుంది. సంఘాల నేతల సిఫారసు ఆధారంగా ఇప్పటికే నిర్మల్ జిల్లాలో 10,548 పెన్షన్లలో 2000పైగా సదరం సర్టిఫికెట్లు అర్హత లేకున్నా జారీ చేసినట్టు సంఘ నేతలే పేర్కొంటున్నారు. వీటిపై విచారణ జరిపి తొలగించాలి.

## శివారు ప్రాంతాల్లో కనిపించని హడావిడి

**హైదరాబాద్ :** రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎన్నికల కోలాహలం నెలకొనగా మేడ్చల్ జిల్లాలో మాత్రం రాజకీయ నిశ్శబ్దం ఏర్పడింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడ దంతో ఆశావహులు ఉత్సాహంగా బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా, మేడ్చల్ జిల్లా నాయకులు నిరుత్సాహంతో ఉన్నారు. మేడ్చల్ హైదరాబాదు జిల్లాల్లో పంచాయతీలు లేనందున ఎన్నికల సందడి లేదు. ఎన్నికల నియమావళి కూడా అమలులో లేదు. జిల్లాలో గతంలో 61 గ్రామపంచాయతీలు, ఐదు మండలాలు ఉండేవి.వీటన్నింటినీ సమీప మున్సిపాలిటీలలో విలీనం చేశారు. కొత్తగా మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. తాజాగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల, ఆనుకుని ఉన్న మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. దీంతో జిల్లాలోని నిజాంపేట్, బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లు, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, దుండిగల్, కొంపల్లి, తూముకుంట, దమ్మగూడ, నాగారం, ఘటకేసర్, పోచారం మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి లో విలీనమయ్యాయి. కొత్తగా ఏర్పడిన ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలు మాత్రమే మిగిలాయి. రాజకీయ నాయకులుగా ఎదగడానికి వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, పట్టణాలలో కౌన్సిలర్ పదవులు తొలిమెట్టుగా భావిస్తారు. స్థానిక సంస్థల వల్ల అనేకమందికి పదవులు లభిస్తాయి. జి హెచ్ ఎం సి లో మున్సిపాలిటీలు విలీనం వల్ల ఆశావహుల అవకాశాల మీద దెబ్బ పడింది. గతంలో ఒక మునిసిపాలిటీలో 30 వార్డులు ఉండటం వల్ల 30 మందికి పదవులు లభించేవి.అదనంగా కో ఆప్షన్ పదవులు కూడా వచ్చేవి. కానీ గ్రేటర్ హైదరాబాదులో విలీనంతో కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే పదవులు వచ్చే అవకాశం ఉంటుంది. కిందిస్థాయి వారికి పదవులు వచ్చే అవకాశం ఉండదు. డబ్బున్న వారికి మాత్రమే పోటీ చేయడానికి అవకాశం దక్కుతుంది. ప్రస్తుత తాజా పరిస్థితుల్లో రాజకీయ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలు విలీనం ఒకేసారి జరగడంతో రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో, మున్సిపాలిటీలలో తమ గ్రామాలను విలీనం చేయకుంటే ప్రస్తుతం తమ గ్రామాలలో కూడా ఎన్నికల సందడి ఉండేదని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు.పంచాయతీలు, పరిషత్తులు, మున్సిపాలిటీలు రద్దుచేసి తమ అవకాశాలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలను జిహెచ్ఎంసిలో విలీనంతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు.

## బిల్డప్ బాబాయ్ రేవంత్ రెడ్డి.. ఏం మాట్లాడినా అబద్ధమే

-మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీశారు. రెండేండ్ల పాలనలో రాష్ట్ర ఆదాయం ఎందుకు తగ్గింది?. ఎన్నికల హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు చేశాం. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో తెలంగాణను నంబర్ వన్‌గా నిలబెట్టాం. ఎన్నో కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి చేశామని అన్నారు. ప్రతీరోజు ప్రజల్ని కలుస్తానని రేవంత్ రెడ్డి మేనిఫెస్టోలో చెప్పారు. రేవంత్ రెడ్డి బిల్డప్ బాబాయ్. ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఒక్క రోజు మాత్రమే ప్రజా దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. నాలుగైదు రోజులు మంత్రులు వచ్చారు.. ఆ తర్వాత వాళ్లు కూడా పత్తా లేరు. ఆ దరఖాస్తులను పట్టించుకున్న నాథుడే లేడు. మేనిఫెస్టోలోని మొదటి కార్యక్రమం, రేవంత్ రెడ్డి మొదటి మాటే తుస్సుమంది. ప్రజా భవన్‌ను జల్సాలకు, విందులకు, వినోదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారు. పొద్దుగాల బ్రేక్‌ఫాస్ట్ మీటింగులు.. మధ్యాహ్నం సెటిల్‌మెంట్లు.. సాయంత్రం గానా భజానాలు, సంగీత్‌లు, ఎంగేజ్‌మెంట్లు, విందులు వినోదాలు జరుగుతున్నాయి. కరీంనగర్ జిల్లాకు చెందిన గొడుగు నాగరాజు అనే రైతు తనకు సమస్య ఉందని ప్రజా భవన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. అతని ఫోన్‌కు సమస్య పరిష్కారం అయిందని మెసేజ్ వచ్చింది.. కానీ ఇప్పటికీ ఆ సమస్య పరిష్కారం కాలేదు.

కేసీఆర్ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణగా తీర్చి దిద్దితే, రేవంత్ రెడ్డి తాగుబోతుల తెలంగాణగా మారుస్తున్నాడు. కేసీఆర్ ప్రతి ఊరికి పల్లె దవాఖానాలు, పెద్ద పెద్ద ప్రభుత్వ హాస్పిటళ్లు కడితే, రేవంత్ రెడ్డి ప్రతి ఊరికి ఒక బారు, పబ్ పెట్టుకోమని చెప్తున్నాడు. ఐటీఐకి, ఐఐటీ, ఐఐఐటీకి తేడా కూడా తెలియని మూరు?డు ఈరోజు ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా ఉన్నాడు. కల్యాణలక్ష్మి చెక్కులు తీసుకునేందుకు మహిళలు వారి పిల్లలతో వస్తున్నారు. పెళ్లికి సహాయం చేస్తున్నావా లేక పిల్లల 21వ రోజుకు సహాయం చేస్తున్నావా?. కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి పథకానికి ఇవ్వాల్సిన రూ.980 కోట్ల నిధులు పెండింగ్‌లో పెట్టింది. అవినీతి ఎలా చేయాలో కాంగ్రెస్ పాలన చూసి నేర్చుకోవాలి. కరప్షన్ నేర్పడానికి కాలేజీ పెడితే.. తెలంగాణ కాంగ్రెస్ కరప్షన్ పాలనను ఒక సిలబస్ మోడల్‌గా పెట్టొచ్చు. ఫైనాన్స్‌లో బిల్లు రావాలి అంటే 30 శాతం ఇవ్వాలి. భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్, ఉత్తమ్, ఆర్ఆర్ ట్యాక్స్ తీసుకువచ్చారు. వ్యవస్థీకృత అవినీతికి కాంగ్రెస్ అధిష్టానం బాధ్యత వహించాలి. రెండేండ్లలో నువ్వు జర్నలిస్టులకు చేసింది ఏంది? . ఒక్క అక్రిడేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. జర్నలిస్టుల సంక్షేమాలకు ఒక్క రూపాయి అయినా ఇచ్చావా?' అని హరీశ్ రావు దుయ్యబట్టారు.

## తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోంది

-మొదటిపేజీ తరువాయి

పారదర్శకమైన ప్రభుత్వం ఉందని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ వివరించారు.

**ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తున్న తెలంగాణ: కైలాశ్ సత్యార్థి**

తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో గ్లోబల్ సమ్మిట్ విజయవంతమైందని నోబెల్ అవార్డు గ్రహీత కైలాశ్ సత్యార్థి తెలిపారు. తెలంగాణ ప్రత్యేక విజన్‌తో ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో 20 లక్షల మంది రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని చెప్పారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని గుర్తు చేశారు. వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తెలంగాణ వేగంగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. సంస్కృతి,కళలు,టెక్నాలజీ,పరిశ్రమల హబ్‌గా తెలంగాణ ఉందన్నారు. ఐకమత్యంతో పాటు శాంతియుత పరిస్థితులతోనే అభివృద్ధి సాధ్యమని కైలాశ్ సత్యార్థి వివరించారు.

**మంగళవారంతో ముగియనున్న సమ్మిట్..**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ సోమవారం ప్రారంభమైంది. ఈ సమ్మిట్ మంగళవారంతో ముగియనుంది. ఈ సమ్మిట్‌కు సీఎం రేవంత్ రెడ్డితోపాటు పలువురు కేంద్ర మంత్రులు, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌తోపాటు వివిధ రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. దాదాపు 44 దేశాల నుంచి 154 మంది ప్రతినిధులు, అతిథులు ఈ సమ్మిట్‌కు హాజరయ్యారు. దేశ, విదేశీ ప్రముఖులు ఈ సమ్మిట్‌కు హాజరయిన నేపథ్యంలో భారీగా బందోబస్తును ఏర్పాటు చేశారు.

## శీతాకాల విడిది హైదరాబాద్‌కు రాష్ట్రపతి

**హైదరాబాద్:** రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము దక్షిణాది శీతాకాల విడిది ఖరారైంది. ఈ నెల 17 నుంచి 22వ తేదీ వరకు బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో ద్రౌపదీ ముర్ము విడిది చేయనున్నారు. సాంప్రదాయంలో భాగంగా ప్రతి సంవత్సరంలో డిసెంబర్ నెలలో శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి హైదరాబాద్‌లో బస చేస్తారు. ఈ మేరకు ఈ సంవత్సరం కూడా షెడ్యూల్‌ను కొనసాగిస్తున్నారు. ఈ ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి పలు ముఖ్య కార్యక్రమాలలో పాల్గొంటారు. డిసెంబర్ 21న రాష్ట్రపతి వివిధ వర్గాల ప్రతినిధులతో సమావేశం అవుతారు. ఈ సమావేశం అనంతరం నిర్వహించే తేనీటి విందులో ఆమె పాల్గొంటారు. చివరగా, డిసెంబర్ 22న ఉదయం ఆమె హైదరాబాద్ నుంచి తిరిగి ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.

## వెన్యూకు ట్రంప్ పేరు



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా హైదరాబాద్‌లోని కీలక రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు, యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. అలాగే.. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల పేర్లతోనూ జంక్షన్లకు పేర్లు పెడతారు. ఈ సందర్భంగా చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్‌పై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ ప్రముఖులు, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా.. హైదరాబాద్‌లోని కీలకమైన రహదారులకు ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.హైదరాబాద్‌ను ప్రపంచంతో అనుసంధానించే క్రమంలో... వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారి కృషిని గౌరవించడంతో పాటు.. నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫ్యూచర్ సిటీ లోని ప్రధాన రహదారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దార్శనికుడు రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు నివాళిగా నిలుస్తుంది.అమెరికా దేశానికి చెందిన ప్రముఖులను గౌరవించే విధంగా.. యూఎస్ కాన్సులేట్ వెళ్లే రహదారికి 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. నగరంలో సాంకేతిక రంగానికి ఉన్న ప్రాధాన్యతను చాటి చెప్పేలా మరికొన్ని కీలక ప్రాంతాలకు ప్రముఖ టెక్నాలజీ సంస్థల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ , విప్రో జంక్షన్ల పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. ఈ పేర్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖకు , అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలో లేఖ రాయనుంది.గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి రానున్న అతిథులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి అంశంలోనూ తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా ప్రణాళికలు రచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చారిత్రక చిహ్నాలైన చార్మినార్ , కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి.. రాష్ట్ర గొప్ప సంస్కృతిని అతిథులకు చూపించనున్నారు.సచివాలయం వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రం సాధించిన అభివృద్ధి తీరు, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా ప్రదర్శించనున్నారు. 'రైజింగ్ తెలంగాణ - 2047' లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు ఉండనున్నాయి

# పాతపల్లి గ్రామంలో మాస్ లైన్ మళ్ళీ దూకుడు

**వరుసగా రెండుసార్లు సర్పంచ్ పదవిని కైవసం చేసుకున్న సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ**

**నారాయణపేటజిల్లా ప్రతినిధి,డిసెంబర్08 (సూర్యరేఖ)** నారాయణపేట జిల్లా,ధన్వాడ మండలం, పాతపల్లి గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మూడవసారి సర్పంచ్ పదవికి నామినేషన్ వేసిన సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ అభ్యర్థి టేరప్ప ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి టేరప్ప మాట్లాడుతూ...మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య స్ఫూర్తితో గ్రామంలో ఎడమపక్ష బలం ఆయనకు గట్టిగానే ఉందని,గతం నుండి రాజకీయ అనుభవం గల వ్యక్తినని పాతపల్లిగ్రామంలో ఇదివరకు కనీవిని ఎరగని రీతిలో అభివృద్ధి పనులు అనగా మరుగు దొడ్లు,సీసీ రోడ్లు,ఇంకుడు గుంతలు,పాఠశాల భవననిర్మాణం గ్రామంలో అండర్ డ్రైనేజీ,పారిశుద్ధ పనులు,ఉపాధి హామీలో రైతులకు పంట పొలాలకు వెళ్లే దారులు,ఊర చెరువు నుండి



పంటలకు సాగునీరు అందించడం ఒండు మట్టి తీయడం వలన జిల్లా కలెక్టర్ నుండి గ్రామానికి అవార్డు దక్కడం,ఇలాంటివి ఎన్నో పనులు చేశానని తెలిపారు.గ్రామస్తులు మాట్లాడుతూ...ఈ సారి పాతపల్లి గ్రామంలోఎర్రజెండా ఎగరడం దాదాపు ఖాయమని,ప్రస్తుతం సర్పంచ్ అభ్యర్థి ప్రచారంలో వేగం పెంచడంతో పార్టీ గెలుపు



అవకాశం బలపడిందని పలువురు గ్రామస్తుల అహాభిప్రాయం వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు టెంకాయల బీరప్ప,అందేరి రవి,చంద్రపోళ్ళ వెంకటమ్మ,తెలుగు సంధ్య,అనిత ముదిరాజ్,సుక్కపోతు లక్ష్మి,బుర్ర తిమ్మన్న,బండ శ్రీను,డ్రైవర్ లక్ష్మితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# నార్మ్ లో ఏ-ఐడియా స్టార్ట్అప్స్తోపరస్పర చర్చ







**సహకార అవకాశాల విస్తరణ..**

**రాజేంద్రనగర్,డిసెంబర్08(సూర్యరేఖ)** భారతీయ స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ మనోజ్ మిట్టల్ ఐసీఏఆర్-నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రిసర్చ్ మేనేజ్మెంట్ హైదరాబాద్ పరిధిలోని అసోసియేషన్ ఫర్ ఇన్నోవేషన్ డెవలప్మెంట్ ఆఫ్ ఎంట్రప్రెన్యూర్షిప్ ఇన్ అగ్రికల్చర్ (ఏ-ఐడియా)ను సందర్శించారు.ఏ-ఐడియా అండ్ స్టార్ట్అప్స్తో పరస్పర చర్చ-సహకార అవకాశాల విస్తరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏ-ఐడియా సీఈఓ ఐసీఏఆర్ నార్మ్ ఏబీఎం విభాగం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ రంజిత్కుమార్ మాట్లాడుతూ.. ఎస్ఐడీబీఐ,ఏ-ఐడియా మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం,వినూత్న ఆలోచనల ఆధారిత వ్యాపారాలను ప్రోత్సహించడం వ్యవసాయ స్టార్ట్అప్సు ఆర్థిక మద్దతు సామర్థ్యాభివృద్ధిని అందించడం ఈ పర్యటన ముఖ్యలక్ష్యంగా అభివర్ణించారు.ఈ కార్యక్రమంలో మనోజ్ మిట్టల్ శాస్త్రవేత్తలు స్టార్ట్అప్ స్థాపకులు అధికారులు అధ్యాపకులు పరిశోధకులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రాజేంద్రనగర్ పాస్టర్స్ ప్యామిలీస్ క్రిస్మస్ వేడుకలు

**రాజేంద్రనగర్,డిసెంబర్08(సూర్యరేఖ)** క్రిస్మస్ సంబరాల నిర్వాహణ కోసం ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి,తెలంగాణ ప్రభుత్వం తరపున రాష్ట్రంలోని ఏడు వేల క్రైస్తవ సంఘాలకు రూ.33 కోట్లను కేటాయించారని క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ తెలిపారు. సోమవారం గండిపేట్ మండలం హైదర్శకోట్ హిమగిరినగర్ లోని పెనుయేల్ గాస్పెల్ చర్చిలో రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్ అధ్యక్షతన జరిగిన రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫ్యామిలీస్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ లో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ నెల19,20 లేదా 22వ తేదీలలో రాష్ట్ర స్థాయి క్రిస్మస్సంబరాలను నిర్వహించుకునే అవకాశం ఉందని ఆ వేడుకలలో ముఖ్యమంత్రి,రాష్ట్ర మంత్రి మండలి సభ్యులందరు పాల్గొంటారని,క్రైస్తవులు వేలాదిగా తరలివచ్చి క్రిస్మస్ సంబరాలను విజయవంతం చేయాలన్నారు. పెనుయేల్ గాస్పెల్ చర్చిలో జరిగిన క్రిస్మస్ సంబరాలలో జాషువా గుమ్మళ్ల మినిస్ట్రీస్ వ్యవస్థాపకలు రెవరెండ్ డాక్టర్ జాషువా గుమ్మళ్ల బైబిల్ సందేశాలను అందజేశారు.క్రీస్తు



పుట్టుకను గురించి గొల్లలకు సువార్తమానం అందినప్పుడు వారు ఎంతో సంతోషించి దేవుని వద్ద నుంచి యేసయ్య జన్మించాడని సందేశం వచ్చిందని ఆ వార్తను అనేక మందికి తెలియజేశారన్నారు.నేడు క్రైస్తవ సంఘాల పాస్టర్లుగా పనిచేస్తున్న ప్రతి సేవకుడు సేవకురాలు యేసు క్రీస్తు జనన విధానాన్ని ప్రజలకు తెలియజేయడంలో ముందుండాలన్నారు. యేసయ్య చూపిన మంచి మార్గాన్ని,సత్యమార్గాన్ని ప్రజలకు తెలియజేసి వారిని సన్మార్గంలో నడిపించాలన్నారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా మైనారిటీ సెల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ విజయకుమార్ రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ గవర్నింగ్ బాడీ సభ్యులు రెవరెండ్ పి.స్వర్ణకుమార్, రెవరెండ్



కె.నతానియేల్,రెవరెండ్ సీహెచ్ జాన్ మోజెస్ ఫెలోషిప్ ఉపాధ్యక్షులు రెవరెండ్ సీహెచ్ సునీల్ సామ్యూల్,కోశాధికారి రెవరెండ్ జేపీ పాల్, కార్యదర్శి రెవరెండ్ ఎన్.రవికుమార్,కమిటీ సభ్యులు రెవరెండ్ సామ్యూల్ రాజు,రెవరెండ్ ఎన్.రాజారాం, రెవరెండ్ డి.ఆనంద్ పాల్ రెవరెండ్ కె.సురేశ్, రెవరెండ్ జే.పాల్ దేవరాజ్,పాస్టరమ్మల కమిటీ అధ్యక్షురాలు సిస్టర్ అనురాధ స్వర్ణకుమార్,ప్రధాన కార్యదర్శి సిస్టర్ స్వర్ణ రాజారాం,కోశాధికారి సిస్టర్ ఫిబే బాబుజీ క్రైస్తవ సంఘాల నాయకులు మలాకీ రత్నం ఆర్.శ్రావణ్,అగ్నేస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాస్టర్ల కుటుంబ సభ్యులకు ఫెలోషిప్ తరపున కానుకలను అందజేశారు.

# బస్టాండ్ లో డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ బృందం విస్తృత తనిఖీలు

**రామాయంపేట,డిసెంబర్08(సూర్యరేఖ)** రామాయంపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో సోమవారం భద్రత తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ డివి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రామాయంపేట ఎస్సై బాలరాజ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలలో నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ మరియు బాంబు స్క్వాడ్ బృందం విస్తృత తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై బాలరాజ్ మాట్లాడుతూ...ఆర్టీసీ బస్టాండ్ దుకాణ సముదాయాలో డాగ్ స్క్వాడ్,బాంబు స్క్వాడ్ బృందం ద్వారా గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలపై తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. బస్టాండ్ పరిసరాలలో ప్రయాణికులకు ఓ సురక్షిత వాతావరణాన్ని కల్పిస్తూ ఎలాంటి భయభ్రాంతులకు గురి కాకుండా ఉండేందుకు అన్ని ప్రాంతాలలో మత్తు పదార్థాలపై పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు.ఎవరైనా గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను విక్రయించిన అక్రమంగా రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు



తీసుకుంటామన్నారు.ఈ తనిఖీలలో డాగ్ స్క్వాడ్ బాంబు స్క్వాడ్ బృందం పోలీసులు పాల్గొన్నారు.

## నెట్ జీరో స్టాల్ కు భారీగా స్వదేశీ విదేశీ సందర్శకుల తాకిడి..




**హైదరాబాద్,డిసెంబర్ 8(సూర్యరేఖ)** తెలంగాణ రైజింగ్ 2047 సమ్మిట్ లో భాగంగా ఎక్స్పోలో ఏర్పాటుచేసిన నెట్ జీరో స్టాల్ కు విశేష ఆదరణ లభిస్తుంది.ఈ స్టాల్ లో ఎలక్ట్రిసిటీ వెహికల్, వేస్ట్ టు ఎనర్జీ,విండ్ పవర్,పంప్డ్ స్టోరేజ్ పవర్ జనరేషన్,బిఈఎస్ఎస్,సోలార్ ప్యానల్స్ విధానంలో విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ఏర్పాటు చేశారు. వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు,విదేశీ ప్రతినిధులు, పలువురు పారిశ్రామికవేత్తలు స్టాల్ ను సందర్శించి అక్కడ ప్రదర్శిస్తున్న నమూనాలను నిశితంగా పరిశీలించారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్ల నమూనాలను ప్రదర్శించడం వలన ఈ స్టాల్ అత్యధిక సందర్శకులను ఆకర్షించింది.పంపుడ్ స్టోరేజ్ ప్లాంట్ పనితీరుకు సంబంధించి రియల్ టైం లో ప్రదర్శించడాన్ని పలువురు అభినందించారు విధిగా దీని గురించి అడిగి తెలుసుకున్నారు. పర్యావరణం, గ్రీన్ ఎనర్జీపై అవగాహన కల్పించడం గురించి నెట్ జీరో క్విజ్ సాఫ్ట్వేర్ కూడా రూపొందించారు. పలువురు సందర్శకులు ఎంతో ఉత్సాహంగా ఈ క్విజ్ లో పాల్గొని నెట్ జీరో సర్టిఫికెట్ ను పొందారు. టీజీ ఎస్పీడీసీఎల్ సీఎండి ముషారఫ్ ఫరూఖి,డైరెక్టర్లు డాక్టర్ నరసింహులు,శివాజీ,ఆర్ఆర్ జోన్ సిఈ పాండ్యా నాయక్,తెలంగాణ పవర్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి.రత్నాకర్ రావు,ఇతర అధికారులు సందర్శకులకు ఈ నమూనాల గురించి వివరించారు.

## అయ్యప్పమాలదారునిపై వ్యక్తి దాడి.. ఘటన కలకలం

**బాధ్యులపై చర్యలు తీసుకోవాలని అయ్యప్ప మాలదారులు డిమాండ్..**
**పోలీసులకు ఫిర్యాదు చేసిన స్వామి**



**రాజేంద్రనగర్,డిసెంబర్08(సూర్యరేఖ)** అయ్యప్ప మాలధారునిపై ఓ వ్యక్తి దాడికి పాల్పడిన సంఘటన మైలార్ దేవ్ పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.వివరాల ప్రకారం...దుర్గానగర్ చౌరస్తాలో అయ్యప్ప స్వామి మాలధరించిన దీపక్ అనే యువకునిపై ఓ వ్యక్తి దాడికి పాల్పడాడు.దీంతో దీపక్ స్వామి మైలార్ దేవ్ పల్లి పోలీసులను ఆశ్రయించాడు.ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎన్నికల నియమావళి గురించి అభ్యర్థులకు అవగాహన కార్యక్రమం..





**రామాయంపేట,డిసెంబర్08(సూర్యరేఖ)** రామాయంపేట మండల ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఉన్న ఐకెపి కార్యాలయంలో సోమవారం రెండో విడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో పోటీ చేస్తున్న గ్రామపంచాయతీ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులకు సాధారణ ఎన్నికల జిల్లా వ్యయ పరిశీలకులు జుల్ఫికర్ అలీ ఎన్నికల నియమావళి గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్నికల పరిశీలకులు జుల్ఫికర్ మాట్లాడుతూ... రామాయంపేట మండల వ్యాప్తంగా గ్రామాల్లో పోటీ చేస్తున్న సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులు ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ఖర్చుల విషయంలో సర్పంచ్ అభ్యర్థులు అయితే 1 లక్ష 50 వేలు దాటకుండా ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు.వార్డు మెంబర్లు అయితే 30 వేలు దాటకుండా ఖర్చు చేయవలసి ఉంటుందన్నారు.అదనంగా అభ్యర్థులు ఖర్చు చేసినట్లయితే చెక్కు రూపంలో ఖర్చులు చేయవలసి ఉంటుందన్నారు.అభ్యర్థులకు ఎన్నికల నియమావళిని వ్యయ నిబంధనల గురించి పూర్తిగా అవగాహన కల్పించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఎస్సై బాలరాజ్ మాట్లాడుతూ... గ్రామాల్లో సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులు ప్రచారానికి సంబంధించి మండల ఎంపీడీవో మరియు తహసీల్దార్ అనుమతిని తప్పకుండా తీసుకోవాలన్నారు.ఆటో వాహనాల ద్వారా మైక్ ప్రచారానికి ఆటో వాహనానికి సంబంధించి ఆర్సీ పత్రాలు డ్రైవర్ పేరు వాహనం నెంబర్ ను మీ సేవాలో దరఖాస్తు చేసుకుని అభ్యర్థులు చాలన్ ను తీసుకొని తమకు అందించి మీరు ప్రచార అనుమతిని పొందవచ్చన్నారు. లేనియెడల ఎన్నికల నిబంధనల ప్రకారం చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శాజీలోద్దీన్,మండల వ్యయ పరిశీలకులు విజయ్ భాస్కర్,లయసన్స్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ గౌడ్,ఎస్సై బాలరాజ్ సర్పంచ్ మరియు వార్డు మెంబర్ అభ్యర్థులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుత పాత్రికేయులకు జాతీయస్థాయి గుర్తింపు

## న్యూఢిల్లీలో మందమర్రి జర్నలిస్టులకు లెజెండ్రీ పురస్కారం..

**మందమర్రి,డిసెంబర్08(సూర్యరేఖ)** దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా తెలుగు సాంస్కృతి సాహితీ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జర్నలిజం విభాగానికి సంబంధించిన లెజెండ్రీ పురస్కారం 2025కు గాను మందమర్రికి చెందిన జర్నలిస్టులు మహమ్మద్ ఖాసీం,జాడ క్రాంతికుమార్లకు పురస్కారం అందడం విశేషంగా నిలిచింది. ప్రాంతీయ సమస్యలను నిస్సహాయుల గొంతుగా పాలకుల చెవులకు చేర్చడం,ప్రజల కష్టసుఖాలను నిజాయితీగా ప్రజావేదికపై ఉంచడం సమాజహితమే లక్ష్యంగా ప్రశ్నించే జర్నలిజాన్ని కొనసాగించడం ద్వారా వీరు గుర్తింపు పొందారు.వృత్తిపరమైన నిబద్ధతతో పాటు సామాజిక బాధ్యతను సమపాళ్లలో




నిర్వర్తిస్తున్నారని పురస్కార కమిటీ ప్రశంసించింది. కార్యక్రమంలో భాగంగా వారు మాట్లాడుతు... పాత్రికేయులుగా మరింత బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని,సమాజంలో జరుగుతున్న ప్రతి అన్యాయంపై కలం ద్వారా స్పందించడమే తమ లక్ష్యమని ఈ సందరరేగా వారు పేర్కొన్నారు.ఈ గౌరవం తమ వ్యక్తిగత విజయం కాకుండా ప్రజలకు, జర్నలిజానికి దక్కిన




గౌరవమని అభిప్రాయపడ్డారు. మందమర్రి ప్రాంతానికి చెందిన ఇద్దరు జర్నలిస్టులకు జాతీయ స్థాయిలో లెజెండ్రీ పురస్కారం లభించడం స్థానిక మీడియా వర్గాల్లో హర్షాతిరేకాలను కలిగించింది. ఇది యువ జర్నలిస్టులకు ప్రేరణగా నిలవడమే కాకుండా బాధ్యతాయుత జర్నలిజానికి సజీవ ఉదాహరణగా మారిందని పలువురు అభిప్రాయపడ్డారు.

# ఉప్పల్ సెంట్ మటిల్డాస్ మోడల్ స్కూల్ లో ఉచిత దంత వైద్యశిబిరం

**ఉప్పల్,డిసెంబర్ 08(సూర్యరేఖ)**ఉప్పల్ శ్రీసిరి మల్టీ స్పెషాలిటీ డెంటల్ క్లినిక్,స్వరూప్ నగర్ కాలనీ ఎస్ విఆర్ మెడికల్ సంయుక్త ఆధ్వర్యంలో సెంట్ మటిల్డాస్ మోడల్ స్కూల్, విజయపురి కాలనీలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు.డాక్టర్ సౌజన్య పాల్గొని విద్యార్థులకు దంత సమస్యలు ఉన్న వారికి తగిన పరీక్షలు నిర్వహించి,విద్యార్థులకు దంత సమస్యలపై అవగాహన కల్పించారు.విద్యార్థులు దంత సంరక్షణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. దంత సమస్యలు తీవ్రమవ్వక ముందే డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. క్రమం తప్పకుండా బ్రష్ చేయడం,పళ్లపై ప్లాక్ ఏర్పడకుండా ఉండేలా మరియు ప్రతి 6 నెలలకు ఒకసారి క్లినిక్కి వచ్చి చెక్అప్ చేయించుకోవాలని, చిగుళ్ల వ్యాధి గురించి వివరంగా వివరించారు. మరియు పరిశుభ్రత పాటించాలని సూచించారు.



ఈ సందరరేగా స్కూల్ ప్రిన్సిపాల్ జాన్సన్ జాన్ మాథ్యూ మాట్లాడుతూ... విద్యార్థులు ఆరోగ్య పరిరక్షణపై శ్రద్ధ పెంచుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని చెప్పారు.ఈ శిబిరం ద్వారా విద్యార్థులు దంత పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల



సూచనలు పొందారని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంత చేసినందుకు స్కూల్ సిబ్బందికి నిర్వాహకులు ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందడానికి ఓటు హక్కు అత్యంత కీలకం

ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి..
సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని సందర్శించిన డిసిపి
మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్





**మంచిర్యాల,డిసెంబర్08(సూర్యరేఖ)** ప్రజాస్వామ్యం అభివృద్ధి చెందడానికి ఓటు హక్కు అత్యంత కీలకమైన అంశమని,ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా,నిర్భయంగా, సద్వినియోగం చేసుకున్నప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతమవుతుందని మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ అన్నారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ దండేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోనీ సున్నిత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మంచిర్యాల డీసీపీ భాస్కర్,ఏసీపీ ఆర్.ప్రకాష్ తో కలిసి కాసిపేట్ గ్రామం దండేపల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా డీసీపీ ప్రజలతో మాట్లాడుతూ... స్వేచ్ఛగా భయంలేకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.ఎలాంటి ఒత్తిడులు,బెదిరింపులు లేకుండా మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని డీసీపీ ప్రజలను ప్రోత్సహించారు. గ్రామాల్లో ఎవరికైనా ఎన్నికల ప్రచారం చేయడానికి పూర్తిగా స్వేచ్ఛ ఉంటుందని శాంతియుత వాతావరణంలో పారదర్శక ఎన్నికల కోసం తగిన బందోబస్తు చర్యలు చేపట్టాలని, పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ,భద్రత,సరైన బారికేడింగ్ ఏర్పాట్లు చేయాలని డీసీపీ పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారి చేశారు.ఈ కార్యక్రమంలో డిసిపి వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, లక్షెట్టిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రమణమూర్తి,దండేపల్లి ఎస్ఐ తైహిసినోనుద్దీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీచైతన్య పాఠశాలలో నాసా కాంటెస్ట్ ప్రోగ్రామ్ కిట్స్ పంపిణీ..

**మందమర్రి,డిసెంబర్08(సూర్యరేఖ)**శ్రీచైతన్య పాఠశాల మందమర్రి బ్రాంచ్ నుండి నాసా కాంటెస్ట్ ప్రోగ్రామ్లో పాల్గొన్న విద్యార్థులకు నాసా కిట్లను పంపిణీ చేశారు.శ్రీచైతన్య పాఠశాల సోమవారం నాసా ప్రోగ్రాం ఎంతో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పట్టణ ఎస్సైశివ నీతి రాజశేఖర్ పాల్గొని నాసాలో కాంటెస్ట్ ప్రోగ్రామ్లో పాల్గొన్న విద్యార్థులందరికీ నాసా కిట్టును అందజేశారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... భవిష్యత్తులో విజ్ఞాన శాస్త్రం సాంకేతిక రంగాలలో నైపుణ్యం పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులందరూ ఉన్నత స్థాయికి చేరుకోవాలని విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కిట్స్ పంపిణీ అనేది శాస్త్రీయ ఆలోచన,ప్రయోగాత్మక నేర్పు,అంతరిక్ష శాస్త్రంపై ఆసక్తిని పెంపొందించేలా ఉత్తేజాన్ని విద్యార్థుల్లో కలిగిస్తాయని ఆయన కొనియాడారు. శ్రీచైతన్య పాఠశాలలో విద్యతో పాటు విజ్ఞాన దాయకమైన కార్యక్రమాలను నిర్వహించడం ఆనందదాయకమైన



విషయమని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏ.జి.యం అరవింద్ రెడ్డి,అకాడమిక్ కోఆర్డినేటర్ బి.నాగరాజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.రమేష్,అకాడమిక్ డీన్ కె. రవికుమార్ ప్రైమరి ఇంచార్జ్ ఎన్.సునిత, ప్రిప్రైమరి ఇంచార్జ్ ఎ.తిరుమల నాసా ఇంచార్జ్ అతిథులతో పాటు పాఠశాల ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎండోమెంట్స్ కాలనీలో పర్యటించి సమస్యలు పరిష్కరించిన కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు..




**ఉప్పల్,డిసెంబర్08(సూర్యరేఖ)**రామంతపూర్ డివిజన్లోని ఎండోమెంట్స్ కాలనీలో కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు అధికారులతో కలిసి సోమవారం పర్యటించి సమస్యలు పరిష్కరించారు.బస్తీవాసులు ఇటీవల కాలంలో లోప్రెజర్ కారణంగా మంచినీటి సరఫరా సరిగా జరగడం లేదని,శానిటేషన్ సమస్యలు పెరుగుతున్నాయని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు ద ృష్టికి తీసుకువచ్చారు.వారి సమస్యలను గుర్తించిన కార్పొరేటర్ వెంటనే స్పందిస్తూ సంబంధిత శాఖాధికారులను కాలనీకి పిలిపించి కాలనీలో పర్యటన నిర్వహించారు.కాలనీలో శానిటేషన్ సమస్య తీవ్రంగా ఉండటాన్ని గుర్తించిన వెంటనే శానిటేషన్ సిబ్బందిని మొబిలైజ్ చేసి ఆప్రాంతాన్ని పూర్తిగా శుభ్రపరిచేలా చర్యలు చేపట్టారు.కాలనీ ప్రజలు దీనిపై సంత ృప్తి వ్యక్తం చేశారు.మంచినీటి లోప్రెజర్ సమస్యపై అధికారులు సాంకేతిక లోపం కారణంగా తాత్కాలిక అంతరాయం ఏర్పడిందని,మంగళవారం నుండి వచ్చే నీటి సప్లై నుంచే సమస్య పూర్తిగా పరిష్కారమవుతుందని కార్పొరేటర్కు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎండబ్ల్యూఎస్ మేనేజర్ రవీందర్,శానిటేషన్ ఎస్ఎఫ్ఐ చంద్రకాంత్, బస్తీవాసులు ప్రభాకర్, సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ గా చిల్లంచర్ల కృషవేణి నియామకం..



**హైదరాబాద్,డిసెంబర్08 (సూర్యరేఖ)** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో కార్యకలాపాలు కొనసాగిస్తున్న హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కు తెలంగాణా రాష్ట్రానికి చెందిన చిల్లంచర్ల కృషవేణిని తెలంగాణ రాష్ట్రకి వైస్ ప్రెసిడెంట్ గా నియమిస్తూ హెడ్ సంస్థ చైర్మన్ మాధవ్ ఉత్తర్వులు జారీ చేసే సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందరరేగా చిల్లంచర్ల కృషవేణి మాట్లాడుతూ నా మీద నమ్మకం ఉంచి నన్ను రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్గా నియమించినందుకు చైర్మన్ మాధవ్,నా నియామ కానికి కృషిచేసిన జాతీయ ప్రధాన కార్యదర్శి సతీష్ దేవరకొండలకు ధన్యవాదాలు తెలియజేశారు.నా శక్తి మేరకు సంస్థ ఎదుగుదలకు కృషి చేస్తానని బాధితులకు అండదండగా ఉంటానని స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం లభించే లాగా పోరాటం చేస్తానని పేర్కొన్నారు.తన దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించి మానవ హక్కుల పరిరక్షణకు తన వంతుకృషి చేస్తానన్నారు.సంస్థ నిర్వహించే కార్యక్రమాల విజయవంతా నికి కృషి చేయడంతో పాటు వారి ఆదేశాల మేరకు అవసరమైన కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తరఫున మానవ హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉంటామని తెలిపారు.పదవి స్వీకరించిన సందరరేగా సంస్థ సభ్యులు పురప్రముఖులు చిల్లంచర్ల కృష వేణిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు

## కాంగ్రెస్ పాలనలో రాష్ట్రంలో అప్పుల బాధతో మరో రైతు ఆత్మహత్య..



**నాంపల్లి, హైద్రాబాద్, డిసెంబర్ 08 (సూర్యరేఖ)** కాంగ్రెస్ పాలనలో అమలు కాని బూటకపు వాగ్దానాలతో మోసపోయిన భూక్యా జామ్లా(58) అనే రైతు అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడినాడని భారతీయ జనతా పార్టీ అనుబంధ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవర శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేసాడు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దేవర శ్రీనివాస్ మాట్లాడుతూ... మహబూబాబాద్ జిల్లా కురవి మండలం నారాయణపురం శివారులోని పాత తండాలో రైతు తనకున్న ఎకరం 10 గుంటలతో పాటు,మరికొంత భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్న భూక్యా జామ్లా(58) అనే రైతు పంట దిగుబడి ఆశించిన స్థాయిలో రాక,కాంగ్రెస్ ప్రభుత్వ గిట్టుబాటు ధర తక్కువగా ఉందని,అప్పులు తీర్చే మార్గం లేక,అప్పుల బాధతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన దేవర శ్రీనివాస్ తెలిపారు.ప్రభుత్వం రైతు భూక్యా జామ్లా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని దేవర శ్రీనివాస్ డిమాండ్ చేసారు.

# పోలీసులు సర్పంచ్ అభ్యర్థులతో సమావేశం




**బెల్లంపల్లి,డిసెంబర్08(సూర్యరేఖ)** తాళ్లగురిజాల మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్ అభ్యర్థులతో పోలీసులు సమావేశం నిర్వహించారు. బెల్లంపల్లి సర్కిల్‌కు చెందిన సుమారు పది మంది పోలీసు సిబ్బంది పాల్గొన్న ఈ సమావేశానికి సి.ఐ చి.హనోక్ నాయకత్వం వహించారు.ఆయనతో పాటు ఎస్.ఐ రామకృష్ణ ఎస్.ఐ శ్రీధర్,తాళ్లగురిజాల పోలీసు స్టేషన్ సిబ్బంది,రాములపల్లి అవుట్‌పోస్ట్ కానిస్టేబుళ్లు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా జరగాలంటే ప్రతి అభ్యర్థి చట్టప రంగా ప్రవర్తించాలనే దానిపై పోలీసులు స్పష్టమైన సూచనలు చేశారు. కులం,మతం,భాష పేరుతో ప్రజల్లో ఉద్రిక్తతలు రేపే ప్రకటనలు నిషేధమని అధికారులు తెలిపా రు.మతం లేదా కులం పేరిట ఓట్లు అడగడం ఎన్నికల నేరమని స్పష్టం చేశారు. దేవాలయాలు మసీదులు,చర్చిల వంటి ప్రార్థనా స్థలాల్లో ప్రచా రం చేయరాదని అభ్యర్థుల వ్యక్తిగత జీవితంపై అసత్య ఆరోపణలు చేయడం కూడా చట్టవిరుద్ధ మని వివరించారు. వ్యక్తుల ఇళ్ల ఎదుట నిరసనలు పికెటింగ్,ఇతర అభ్యర్థుల ప్రచార సామగ్రిని ధ్వంసం చేయడం వంటి చర్యలు పూర్తిగా నిషేధమని హెచ్చరించారు.పోలింగ్‌కు నలభై నాలుగు గంటల ముందు సమావేశాలు ర్యాలీలు నిర్వహించరాదని పోలింగ్ కేంద్రానికి వంద మీటర్ల పరిధిలో ప్రచారం నిషేధమని తెలిపారు. ఓటర్లకు లంచాలు ఇవ్వడం వస్తువులు పంపిణీ చేయడం, ఓటర్లకు రవాణా సదుపాయం కల్పించ డం వంటి చర్యలు ఎన్నికల నేరాలుగా పరిగణించ బడతాయని అధికారులు స్పష్టం చేశారు.ప్రతీ అభ్యర్థి,ప్రతీ కార్యకర్త చట్టం పాటిస్తేనే ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతాయని శాంతిభద్రతకు భంగం కలిగించే ఏ చర్య జరిగినా కఠిన చర్యలు తప్పవని సి.ఐ చి.హనోక్ హెచ్చరించారు.

## చిల్కానగర్ డివిజన్ లో పెండింగ్ పనులకు ప్రతిపాదనలు తయారు చేయండి

**కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్**

**కార్పొరేటర్ కార్యాలయంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం..**



**ఉప్పల్,డిసెంబర్08(సూర్యరేఖ)** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ సోమవారం తన కార్యాలయంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం అధికారులతో డివిజన్లోని పెండింగ్ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. డివిజన్ లోని పెండింగ్ పనులకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని,టెండర్ అయిన పనులకు ఇనాగ్రేషన్ అయిన వెంటనే కాంట్రాక్టర్లతో పనులు చేయించాలని,మంజూరైన నూతన పనులకు వెనువెంటనే ఇనాగ్రేషన్ కు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.మల్లికార్జున్ నగర్ కాలనీ నుండి చిల్కానగర్ గుట్టపై నుంచి వచ్చే స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ అవుట్లెట్ పనులకు,ఆదర్శనగర్ మోడల్ గ్రేవీ యార్డ్ పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అన్ని చర్యలు,చిల్కానగర్ చౌరస్తా వివేకానంద స్టాచ్యూ నుండి కావేరినగర్ కల్వర్టు వరకు రూ.6 కోట్లతో నిర్మించబోతున్న1000 ఎం.ఎం(డయ)స్టార్మ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనుల శంకుస్థాపనకు అన్ని చర్యలు, పలు బస్తీల్లో కాలనీలో సిసి రోడ్లు స్ట్రామ్ వాటర్ డ్రమ్స్,కమ్యూనిటీ హాల్లో కొరకు నూతన ప్రతిపాదనలో జాప్యం జరగకుండా పూర్తిచేసి పంపాల్సిందిగా కోరడం జరిగింది. మల్లికార్జున్ నగర్ కాలనీలో నాచారం చెరువు నుండి వచ్చే ఓవర్ ఫ్లోర్ వాటర్ ట్రంక్ లైన్ పనులను పూర్తి చేయాలని అన్నారు.డివిజన్లో మిగిలిన ఉద్యానవనాల్లో ఓపెన్ జిమ్ లు,ఆట పరికరాలుకు నూతన ప్రతిపాదనలు తయారు చేయాలని,డివిజన్లో చేపడుతున్న సిసి రోడ్ల నిర్మాణం ఉద్యానవనాల్లో జరుగుతున్న సివిల్ వర్క్ ని తప్పనిసరిగా పర్యవేక్షించాలని నాణ్యత లోపించకుండా అన్ని చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీ.ఈ.వినీల్ గౌడ్, ఏ.ఈ. రాధిక,వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ పాల్గొన్నారు.

# కిక్‌బాక్సింగ్‌లో బెల్లంపల్లి విద్యార్థుల ప్రతిభ




**బెల్లంపల్లి,డిసెంబర్08(సూర్యరేఖ)** సంగారెడ్డిలోని బదర్ ఫంక్షన్ హాల్‌లో ఈ నెల ఆరు, ఏడు తేదీల లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కిక్‌బాక్సింగ్ ఛాంపి యన్‌షిప్ ఇరవై ఇరవై ఐదు ఇరవై ఆరు, అస్మిత ఖేలో ఇండియా జోనల్ సెలెక్షన్‌లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి జననీ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. మ్యూజికల్ ఫాం విభాగంలో చరణ్య,అన్విత గాయత్రి బంగారు పతకాలు సాధించగా,వీరు వచ్చే ఫిబ్రవరిలో డిల్లీలో జరగబోయే ఓపెన్ జాతీయ స్థాయి ఛాంపియన్‌షిప్‌లో పాల్గొననున్నారు. అస్మిత ఖేలో ఇండియా విభాగంలో కర్ణకొండ వైష్ణవి. మ్యూజికల్ ఫాంలో బంగారు పతకం,ముప్పైరెండు కిలోల పాయింట్ ఫైట్ విభాగంలో తమన్నా బంగారు పతకం,ముప్పైఏడు కిలోల లైట్ కాంటాక్ట్‌లో రుచిత బంగారు పతకం,సిరివెన్నెల వెండి పతకం,నలభై రెండుకిలోల పాయింట్ ఫైట్‌లో కరీష్మరాగి పతకం, నలభై ఏడు కిలోల పాయింట్ ఫైట్‌లో ప్రతీక రాగి పతకం,నలభై ఆరు కిలోల లైట్ కాంటాక్ట్‌లో ఆయేషా రాగి పతకం,యాభై ఐదు కిలోలకు పైబడిన లైట్ కాంటాక్ట్‌లో కరిష్మారాగి పతకం,సీనియర్ యాభై కిలోల పాయింట్ ఫైట్ విభాగంలో మానస బంగా రు పతకం సాధించారు.బంగారు,వెండి పతకాల విజేతలు ఈనెల ఇరవై ఐదు మధ్యప్రదేశ్‌లో జరగబోయే అస్మిత ఖేలో ఇండియా రాష్ట్ర స్థాయి సెలెక్షన్‌లో పాల్గొననున్నట్లు జననీ సెల్ఫ్ డిఫెన్స్ కోచ్‌లైన అంబాల శిరీష,జయప్రసాద్ తెలిపారు. విజయాలు సాధించిన విద్యార్థులను అకాడమీ సాంకేతిక దర్శకుడు ఆవుల రాజనర్సు,ప్రధాన కార్యదర్శి సుప్రియ,కిక్‌బాక్సింగ్ జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీలత అభినందించారు.

## యూరియా కోసం క్యూ లైన్ లో పడి కాపులు కాస్తున్న రైతులు..




**నిజాంపేట,డిసెంబర్08(సూర్యరేఖ)** మండల కేంద్రంలో యాసంగి పంటకు గాను రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డారు. మండలానికి సంబంధించి సొసైటీ,ఆగ్రోస్,వర్ష ట్రేడర్స్ లకు యూరియా రావడంతో రైతులు క్యూలైన్ లో వేచి ఉన్నారు రైతుల నుండి పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు ద్వారా రైతుకు రెండు చొప్పున యూరియా బస్తాలను అందిస్తున్నారు. వర్షాకాలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులకు గురైన యాసంగి పంటకు సకాలంలో అందిస్తారంటే ప్రభుత్వ తీరు మారడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు.


## ఈవిఎం గోదాం వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు..

**జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల,డిసెంబర్08(సూర్యరేఖ)**ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు భద్రపరిచిన గోదాం వద్ద పటిష్టమైన బందోబస్తు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల ఈవిఎం గోదాంను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)పి.చంద్రయ్య,గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడుతూ...ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదాం వద్ద పోలీసు సిబ్బంది సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు చేపట్టడంతో పాటు 24 గంటలు సి.సి. కెమెరాల ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు.భద్రత సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలుపుతూ పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు

## టిజిపిఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఉప్పులేటి నరేష్



**మందమర్రి,డిసెంబర్ 08(సూర్యరేఖ)** తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ (టి.జి.పి.ఏ )రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా మందమర్రి పట్టణానికి చెందిన ఉప్పులేటి నరేష్ ను నియమిస్తూ టిజిపిఏ రాష్ట్ర అధ్యక్షుడు గుడిసె పవన్ కుమార్ సోమవారం నియామక ఉత్తర్వులను జారీ చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ గురుకులాల విద్యార్థుల సంక్షేమం కోసం విశేష కృషి చేస్తున్న ఉప్పులేటి నరేష్ ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమితులైన ఉప్పులేటి నరేష్ మాట్లాడుతూ... గ్రామీణ,పట్టణ పేద వర్గాలకు చెందిన ఎస్సీ,ఎస్టీ, బిసీ,మైనారిటీ విద్యార్థులకు నాణ్యమైన విద్య కోసం, సౌకర్యాల కల్పన కోసం కృషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకంతో నాకు రాష్ట్ర కమిటీలో ఆర్గనైజింగ్ సెక్రటరీగా అవకాశం కల్పించిన టిజిపిఏ ఫౌండర్ లు మోత్కూరి యాదయ్య,అంబాల ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు గుడిసె పవన్ కుమార్, ప్రధాన కార్యదర్శి వర్కాల విజయకుమారిలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఆశతో కాదు ఆశయంతో వస్తున్న ఆశీర్వదించండి..

**ఉంగరం గుర్తుకు ఓటేస్తేనే గ్రామ అభివృద్ధి సాధ్యం..**

**గ్రామ సర్పంచ్ అభ్యర్థి వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్..**




**నిజాంపేట,డిసెంబర్08(సూర్యరేఖ)** పరిపాలన విభాగంలో పనిచేసిన అనుభవం ఉండి తన గ్రామాన్ని కూడా ఏ విధంగా పరిపాలించుకోవాలో అన్ని తెలిసిన నాయకుడిగా పీజీ వరకు చదివిన విద్యావంతుడిగా ముందుకు వస్తున్నా నిజాంపేట గ్రామ వాస్తవ్యుడు ఎల్దుర్తి శ్రీకాంత్ గౌడ్,ను ఆశీర్వదించాలని ఆయన గ్రామ ప్రజలను వేడుకున్నాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...చిన్ననాటి నుండి రాజకీయంలో అంచలంచలుగా ఎదుగుతూ గ్రామంలో అందరితో కలివిడిగా ఉంటూ ప్రజల సమస్యలకు నిరంతరం కృషి చేస్తూ తనదైన శైలిలో ప్రచారంతో దూసుకెళ్తున్నారు.గ్రామ అభివృద్ధి జరగాలంటే తప్పకుండా ఉంగరం గుర్తుకు ఓటు వెయ్యాలన్నారు. ఈనెల 14న జరిగే పోలింగ్ లో మొదటి గుర్తు ఉంగరంపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు.

# అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహితీకి గుర్తింపుకు కృషి




**పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి ఢిల్లీ వేదికగా అవార్డుల ప్రదానోత్సవం..**
**తెలుగు సంస్కృతి సాహితి సేవాట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహణ..**

**మందమర్రి,డిసెంబర్08(సూర్యరేఖ)** అంతర్జాతీయ స్థాయిలో తెలుగు సంస్కృతి, సాహిత్యంతో పాటు దేశ సంస్కృతి, సంప్రదాయాలను మరింత ప్రపంచ వ్యాప్తం చేయడంతోపాటు తెలుగు ప్రజలతో పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల ప్రతిభ గల వ్యక్తుల ప్రతిభాపాటవాలను ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి తీసుకురావడం కోసం తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ తెలిపారు. అంతర్జాతీయ సేవా సంస్థ తెలుగు సంస్కృతి సాహితి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం దేశ రాజధాని న్యూఢిల్లీలోని రాష్ట్రీయ ఏక్తా సమితిలో భాగమైన ఎన్ఎం కేంద్రంలో వివిధ రంగాలలో విశేష కృషిచేసిన వారిని పలు పురస్కారాలతో ఘనంగా సత్కరించారు.తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ మాచవరం గౌరీశంకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఢిల్లీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చిర్రావూరి ఓంకారా చారి అసిస్టెంట్ ప్రొఫెసర్ మోహినీ కిషోర్ న్యూఢిల్లీకి చెందిన ఐసిఎస్ఎస్ఆర్ డైరెక్టర్ షరవూ డాక్టర్ నాగరాజాచారి,రాష్ట్రంలోని మంచిర్యాలకు చెందిన డాక్టర్ బొడ్డు వైష్ణవిలు హాజరై,అవార్డు గ్రహీతలకు పురస్కారాలు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన తెలంగాణ ఆంధ్రప్రదేశ్ తమిళనాడు,కర్ణాటక, ఒరిస్సా,ఢిల్లీ తదితర రాష్ట్రాలకు చెందిన వారిని వివిధ పురస్కారాలతో ఘనంగా సత్కరించి, శాలువాతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ విభాగంలో జిల్లాకు చెందిన జర్నలిస్టులు జాడ క్రాంతికుమార్, మహమ్మద్ ఖాసీంలను లెజండ్రి పురస్కారాలతో సత్కరించగా,సామాజిక సేవా విభాగంలో జిల్లాకు చెందిన బత్తుల సరితను గ్లోబల్ ఎక్స్ లెన్స్ పురస్కారం అందించారు.విద్యారంగానికి సంబంధించి ఉన్నత విద్యను అభ్యసించిన డాక్టర్ బొడ్డు వైష్ణవిని ఐకానిక్ పురస్కారంతో ఘనంగా సత్కరించి జ్ఞాపకాలు అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు అవార్డు గ్రహీతలు పలువురు వక్తులు మాట్లాడుతూ...తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ నిర్వహిస్తున్న కార్యక్రమాలను కొనియాడుతూ వారి కృషిని అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో తాండూర్ పోలీసుల ఫ్లాగ్ మార్చ్..



**బెల్లంపల్లి,డిసెంబర్08(సూర్యరేఖ)** రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల డీసీపీ ఆదేశాల మేరకు రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలు శాంతియుతంగా సాగేందుకు తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సుభద్ర కాలనీ,బుధవారం అంగడి బజార్,రాజీవ్ నగర్,ఐబి అండర్ బ్రిడ్జి, మేజర్ తాండూర్ గ్రామపంచాయతీలో బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఎన్నికల్లో అక్రమాలు,డబ్బు పంపిణీలు,బెదిరింపులు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ రవికుమార్ హెచ్చరించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు వేయేందుకు పటిష్ఠ బందోబస్తు చేయనున్నట్టు తెలిపారు.కార్యక్రమంలో ఏసీపీ రవికుమార్ తాండూర్ సిఐ దేవయ్య, తహసీల్దార్ జోత్స్న,ఎంపీడీవో శ్రీనివాస్,ఎస్సై కిరణ్ కుమార్,మాదారం ఎస్సైసౌజన్య,కన్నెపల్లి ఎస్సై భాస్కర్ రావు,భీమిని ఎస్సై విజయ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## 3నెలల ఉచిత శిక్షణ తరగతులకు దరఖాస్తుల ఆహ్వానం..

**మందమర్రి,డిసెంబర్08(సూర్యరేఖ)** మందమర్రి ఏరియా సింగరేణి సేవాసమితి ఆధ్వర్యంలో మూడు నెలలు వివిధ వృత్తి శిక్షణ తరగతులను ఉచితంగా నిర్వహిస్తున్నామని, ఏరియాలోని చుట్టూ పక్కల గ్రామాల మహిళలు దరఖాస్తు చేసుకుని శిక్షణ తరగతులను సద్వినియోగ పరచుకోవాలని సింగరేణి యాజమాన్యం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.టైలరింగ్,బ్యూటీషియన్,మగ్గం వర్క్ ఫ్యాషన్ డిజైనింగ్ వంటి శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్నామని,సింగరేణి ఉద్యోగి భార్య వారి పిల్లలు,మాజీ ఉద్యోగి భార్య వారి పిల్లలు, భూనిర్వాసిత గ్రామాల ప్రజలు ఏరియలోని కే.కే ఓ.సీ.పీ ప్రాజెక్టు,ఆర్కే ఓ.సి.పి ప్రాజెక్ట్ రామకృష్ణాపూర్ చుట్టు ప్రక్కల గ్రామాల మహిళలు ఈ కోర్సులకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.ఈ కోర్సుల శిక్షణ కొరకు ఈనెల 9నుండి15 వ తారీఖు వరకు జిఎం కార్యాలయంలోని పర్సనల్ డిపార్టుమెంట్,సింగరేణి సేవాసమితిలో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని,ఏమైనా సందేహాలు,పూర్తి వివరముల కొరకు సెల్ నెంబర్లు7013359316, 8688150431 సంప్రదించాలని సింగరేణి యాజమాన్యం తెలిపింది.

## వేమనపల్లి మండలంలోని మధుకర్ మరణ ఘటనపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని బీజేపీ డిమాండ్



**బెల్లంపల్లి,డిసెంబర్08(సూర్యరేఖ)** వేమనపల్లి మండలానికి చెందిన మధుకర్ మరణంపై ఇప్పటికీ స్పష్టమైన పురోగతి కనిపించకపోవడం పై భారతీయ జనతా పార్టీ మండల,జిల్లా నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విషయంపై బెల్లంపల్లి పట్టణంలో ప్రెస్ మీట్ నిర్వహించి స్పందించారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ...మధుకర్ మరణానికి సంబంధించిన వివరాలు,ఆయన వదిలిన సమాచారం అన్నీ స్పష్టంగా ఉన్నప్పటికీ కేసు దర్యాప్తు నిరుత్సాహకరంగా సాగుతోందని పేర్కొన్నారు. ఈ ఘటనలో బాధ్యత కలిగిన వారిపై న్యాయపరమైన ప్రక్రియ వేగవంతం కావాలని వారు కోరారు.దర్యాప్తు మందగించడం ప్రజల్లో అనుమానాలు రేకెత్తిస్తున్నందున,సంబంధిత అధికార యంత్రాంగం తక్షణం కఠినమైన చర్యలు తీసుకుని కేసును ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నేతలు సూచించారు.అవసరమైతే పార్టీ పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా, మండల పట్టణ స్థాయి పార్టీ ప్రతినిధులు మహిళా విభాగం సభ్యులు, లీగల్ సెల్ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే,సండ్ర వెంకట వీరయ్య



**ఖమ్మం,డిసెంబర్08(సూర్యరేఖ) :** కల్లూరు మండల పరిధిలోని పడమటలో కారంలో మాజీ సర్పంచ్ కళ్యాణపు కొండలరావు మాతృమూర్తి వరలక్ష్మి దశదిన కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై చిత్రపటానికి నివాళులర్పించారు.ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి,కట్టా అజయ్ కుమార్,లక్కీనేని రఘు,బోబోలు లక్ష్మణరావు,గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తా

**బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అభివృద్ధిని స్వాగతించండి..**
**నిజాంపేట గ్రామ సర్పంచ్ అభ్యర్థి చలిమేటి.నరేందర్**



**నిజాంపేట,డిసెంబర్08(సూర్యరేఖ)** ఒక్కసారి అవకాశం ఇచ్చి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని నిజాంపేట్ గ్రామసర్పంచ్ అభ్యర్థి చలిమేటి.నరేందర్ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం గ్రామంలో నరేందర్ ఇంటింటికి ప్రచారాన్ని జోరుగా నిర్వహించారు. ఈ నెల14న జరిగే సర్పంచ్ ఎన్నికల్లో బ్యాట్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజారితే గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామంలో ఏ సమస్య వచ్చిన వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేస్తానని,సేవ చేసే అవకాశాన్ని తన కల్పించాలని ప్రజలకు విన్నపించారు. గ్రామంలోని యువతకు అండగా ఉంటానని పేర్కొన్నారు.ఒక్కసారి అవకాశం ఇచ్చి తనను భారీ మెజార్టీతో గెలిపించినట్లయితే గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. మీ గ్రామ బిడ్డగా సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కోరారు. గ్రామంలో నిర్వహించే ప్రచారానికి ప్రజల నుండి అపూర్వస్పందన లభిస్తుందన్నారు.

# అవకాశం ఇస్తే అభివృద్ధి చూపిస్తా

**సర్పంచ్ అభ్యర్థి షేరి స్వప్న రమేష్.**



**నిజాంపేట,డిసెంబర్08(సూర్యరేఖ)**గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తననీ సర్పంచుగా ఒక్క అవకాశాన్ని ఇస్తే గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని శేరి స్వప్న రమేష్ అన్నారు. నిజాంపేట మండలం నందిగామ గ్రామంలో సోమవారం ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... నందిగామ గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి గ్రామస్తుల సహకారంగా ఓటును అందించాలన్నారు.ప్రతిరోజు ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలను తెలుసుకుంటూ ప్రభుత్వం నుండి ప్రజలకు రావాల్సిన ప్రతి పథకాన్ని అందించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఓటర్ మహా శ్రేయులు మీ అమూల్యమైన ఓటు టీవీ రిమోట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

# నిజాంపేట మండలానికి 11ఏళ్లు



**నిజాంపేట,డిసెంబర్08(సూర్యరేఖ)**మండల కేంద్రం ఏర్పాటు కొరకు మండల సాధన సమితి ఆధ్వర్యంలో నిరాహార దీక్షలు నేటితో 11 సంవత్సరాలు పూర్తయింది.మండల సాధన కోసం అప్పటి నాయకులు ప్రతిరోజు నిరాహార దీక్షలో పాల్గొని మండల ఏర్పాటు కోసం ఎంతో శ్రమించారు. నూతన మండలం ఏర్పడి11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలకు లేకపోవడం ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే.! మండల ఏర్పాటుతో కొన్ని గ్రామాల నూతన గ్రామపంచాయతీలో ఏర్పడడంతో ఆ గ్రామాల దిశలు మారనున్నాయి.

## భీమారంలో వాహన తనిఖీలు..



**చెన్నూర్,డిసెంబర్08(సూర్యరేఖ)**భీమారం బస్ స్టాప్ వద్ద పోలీసులు సోమవారం వాహనాల తనిఖీ చేశారు.స్థానిక సంస్థల ఎన్నికలవేళ బందోబస్తులో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎస్ఐ శ్వేత మాట్లాడుతూ ఎన్నికలవేళ డబ్బులు, మద్యం అక్రమ రవాణా జరగకుండా చూస్తున్నామన్నారు.ఆధారాలు లేకుండా డబ్బులు తరలిస్తే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

## అప్పుల బాధతో యువకుడు ఆత్మహత్య..



**చెన్నూర్,డిసెంబర్08 (సూర్యరేఖ)** భీమారం మండలం కాజిపల్లి గ్రామ పంచాయతీకి వర్కర్ జాగటి శంకర్ తండ్రి దుర్గయ్య (43)తన కుటుంబ అవసరాల నిమిత్తము చేసిన అప్పును తీర్చలేక మనస్థాపం చెంది ఈనెల7 తేదీ ఇంట్లో ఎవరు లేని సమయంలో గడ్డి మందుతాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు.కుటుంబ సభ్యులు గమనించి వెంటనే చికిత్స నిమిత్తం మంచిర్యాలలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ అక్కడ ప్రథమ చికిత్స అనంతరం అక్కడ నుంచి అక్కడే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున 3 గంటల ప్రాంతంలో మృతి చెందాడు.మృతుని భార్య రజిత ఫిర్యాదు ఇవ్వగా పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.మృతునికి ఇద్దరు కుమార్తెలు సుస్మిత సుస్మిత,ఉన్నారు.

# సర్పంచ్ అభ్యర్థులతో కాశీపేట అధికారుల సమన్వయ సమావేశం





**బెల్లంపల్లి,డిసెంబర్08(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కాశీపేట మండలంలో పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థులతో సమన్వయ సమావేశం నిర్వహించారు.ఎన్నికలు శాంతియుతంగా,నిష్పక్షపాతంగా నిర్వహించడంపై ముఖ్యసూచనలు అధికారులు అందజేశారు. సమావేశంలో మంథమర్రి సిఐ కాశీపేట తహసీల్దార్ ఎంపీడిఓ ఎమ్‌పిఒ ఎన్నికల వ్యయ పర్యవేక్షకులు,దేవాపూర్ ఎస్ఐ పాల్గొన్నారు. అభ్యర్థులకు నడవడి నియమాలు,ప్రచార పరిమితులు గ్రామాల్లో శాంతిభద్రతల నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలు,ఎన్నికల వ్యవస్థలో పాటించాల్సిన నిబద్ధతపై వివరించారు.ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా నిబంధనలకు లోబడి ఎటువంటి అవాంఛనీయ పరిస్థితులు లేకుండా నిర్వహించేందుకు అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని అధికారులు సూచించారు.

# విజయవంతంగా కొనసాగుతున్న టీఎన్జీవో సభ్యత్వ నమోదు





**మంచిర్యాల,డిసెంబర్08(సూర్యరేఖ)** టీఎన్జీవో మంచిర్యాల యూనిట్ అధ్యక్షులు నాగుల గోపాల్ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్పొరేషన్ కమర్షియల్ టాక్స్ డిపార్ట్మెంట్ లోని మొత్తం 97నాన్ గెజిటెడ్ ఉద్యోగులు తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ (టీఎన్జీవో) 2025-26సంవత్సరానికి గాను సభ్యత్వం తీసుకున్నారు.ఈ సందర్భంగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ...ఈ కార్యక్రమం ఉద్యోగుల సంక్షేమం, ఐక్యత కోసం ఉద్దేశించబడిందని టీఎన్జీవో సభ్యత్వ ప్రాముఖ్యతను తెలియజేస్తూ అన్ని శాఖల ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించాలని కోరారు. జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు ప్రతిరోజు మధ్యాహ్నం సమయంలో మీ యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని డిసెంబర్ 10లోపు సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే జిల్లాను ఆదర్శంగా నిలపాలని కోరారు.జిల్లాలోని ఉద్యోగులకు ఎటువంటి సమస్యలు ఉన్నా టీఎన్జీవో జిల్లా సమస్యల పరిష్కారంలో ముందుంటుందని తెలిపారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్,కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య,అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు,టిఎన్జీవో జిల్లా స్పోర్ట్స్ సెక్రటరీ అనురాగ్, వార్డు అధికారులు,మున్సిపల్ శాఖ ఉద్యోగులు శ్రీనివాస్ రెడ్డి,కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మాలల క్రైస్తవ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా ప్రవీణ్

**జగిత్యాల :** భారత జాతీయ మాలల క్రైస్తవ ఐక్యవేదిక జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు. సోమవారం జగిత్యాల లో జాతీయ మాలల ఐక్య వేదిక సమావేశం అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర నాయకులు హాజరుకాగా ఇదే వేదికగా జాతీయ మాలల క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులుగా ముద్దమల్ల ప్రవీణ్ ను నియమించారు. అనంతరం మాలల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు శ్రీహరి మాట్లాడుతూ కుల సంఘాల్లో ఐక్యత లేకుంటే మనుగడ సాధించడం కష్టమన్నారు. తన నియామకానికి కృషి చేసిన మ్యాదరి శ్రీహరికి, రాష్ట్ర నాయకులకు ప్రవీణ్ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కుల సంఘ అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తానని ప్రవీణ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో సాల్మన్ సురేందర్, ప్రసన్న కుమార్, బాబు తదితరులున్నారు.

# ఓట్ల చోరీని నిరసిస్తూ సంతకాల సేకరణ



**మందమర్రి,డిసెంబర్08(సూర్యరేఖ)**ఓట్ల చోరీని నిరసిస్తూ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నోముల ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన సోమవారం పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోడీ పాలనలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, ఎన్నికల సంఘం బీజేపీ కనుసన్నల్లో పనిచేస్తుందని ఆరోపించారు.దేశవ్యాప్తంగా ఓట్ చోర్ జరుగుతుందని దీనిని రాహుల్ గాంధీ బెంగళూరులో ఆధారాలతో సహా నిరూపించడం జరిగిందని,బిజెపి ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో ఓట్ చోరీ చేస్తుందని ఆరోపించారు.రాహుల్ గాంధీ పోరాటానికి మద్దతుగా ప్రజలందరూ ఓటు చోరీ ఉద్యమంలో భాగం కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జాతీయ బీసీ సంఘం నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ...ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైందని,అలాంటి ఓట్లను చోరీ చేయడం సరైనది కాదని,ఇలాంటివి మానుకోవాలని ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకం చేశారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీల్,నాయకులు మంకు రమేష్,మాయ తిరుపతి, సోతుకు ఉదయ్,ఎండి సుకూర్ అందుగుల లక్ష్మణ్, చేగొండ శంకరయ్య నూతి అంజి,హృదయ రాజ్, చిప్పకుర్తి శశి పెద్దిరాజు సునీల్,తదితరులు పాల్గొన్నారు.

# ఇస్మాయిల్ పల్లి గ్రామ సర్పంచ్ గా గెలిపిస్తే సేవకురాలిగా ప్రజలకు సేవలు అందిస్తా

**పెంజర్ల అనిత సైదులు..**



**నాంపల్లి,హైద్రాబాద్,డిసెంబర్08(సూర్యరేఖ)** ఇస్మాయిల్ పల్లి గ్రామ సర్పంచ్ గా తనను గెలిపిస్తే ఓ సేవకురాలిగా ప్రజలకు సేవలు అందిస్తానని సీపీఐ(ఎం)అభ్యర్థి పెంజర్ల అనిత సైదులు అన్నారు. ఈ సందర్భంగా ఆమె కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పెంజర్ల అనిత సైదులు మాట్లాడుతూ...గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్పష్టమైన అవగాహన తనకు ఉన్నదని,ప్రజల పక్షాన ప్రభుత్వంతో పోరాడైన గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పారు.ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కమ్యూనిస్టు పార్టీ కృషి చేస్తుందని,అధికారం ఉన్నా లేకున్నా పేదల పక్షాన పోరాడుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మాదసైదులు జాల ఆంజనేయులు పెంజర్ల కృష్ణ యన్నమల్ల ప్రవీణ్ కుమార్,రాంరెడ్డి, సందీప్రెడ్డి చెరుకు అర్జున్,చిలుకూరి ప్రవీణ్, చిలుకూరి సైదులు చెరుకు మల్లయ్య,మెడబోయిన శేఖర్ మేడబోయిన ముసలయ్య మెడబో యిన నరసింహ పెంజర్ల దేవేందర్ బొడ్డుపల్లి నాగమ్మ సునీత పెంజర్ల రాములమ్మ చిలుకూరి జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

## గెలిపిస్తే సేవకుడిలా పని చేస్తా..

**కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించండి..**

**ఖాసిం పూర్ సర్పంచ్ అభ్యర్థి లౌద్య రామచంద్రనాయక్**



**నిజాంపేట,డిసెంబర్ 08(సూర్యరేఖ)** ఖాసింపూర్ గ్రామ ప్రజలు ఓట్లు వేసి గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షులు గ్రామ సర్పంచ్ అభ్యర్థి లౌద్య రామ చందర్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని పలు వాడల్లో ఇంటింటికి తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు నిరంతరం ప్రజాసేవే పరమావధిగా పనిచేస్తానని,గ్రామంలో అపరిశృతంగా ఉన్న మురుగునీటి కాలువలను సీసీ రోడ్లను వేయించడానికి పాటుపడతానని ఆయన చెప్పారు.తనను గెలిపిస్తే ప్రజల వెంటే ఉండి,ప్రజా సమస్యలను తెలుసుకొని స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు సహకారంతో అధికారులతో మాట్లాడి గ్రామంలోని సమస్యలను తీర్చడానికి కృషి చేస్తానని ఓటర్ మహాశయులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

## హెూరాహెూరి పోటీలో ముగ్గు వెంకటాపురం







**ఖమ్మం,డిసెంబర్08(సూర్యరేఖ):** కల్లూరు మండల పరిధిలోని ముగ్గు వెంకటాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ బిసి మహిళ రిజర్వు చేయబడినది. అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని రాయి పద్మ సర్పంచ్ పదవి రేసులో దూసుకుపోతున్నారు. గ్రామ అభివృద్ధి అధికార పార్టీతోనే జరుగుతుందని గ్రామస్తులు ఇది గమనించి అధికార పార్టీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం నిర్వహిస్తున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా వడ్లమూడి బేబీ స్వరాజ్యలక్ష్మి, సర్పంచ్ అభ్యర్థిగా ప్రచారం ప్రారంభించారు. స్వతంత్ర అభ్యర్థిగా రేసులో ఉన్న బేబీ స్వరాజ్యలక్ష్మి ముగ్గు వెంకటాపురం గ్రామంలో మంచినీటి కొరత ఉన్నందువల్ల మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని, గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఎస్సీ, బీసీ, కమ్యూనిటీ హాల్ ప్రభుత్వ నిధులతో నిర్మిస్తామని, స్కూల్ ప్రహరీ లేక పిల్లలు ఎంతో ఇబ్బందులు గురవుతున్నారని స్కూల్ ప్రహరీ ప్రజల సహకారంతో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. జన సహకారంతో గ్రామంలో ఉన్న కోతుల బెడద నుండి గ్రామాన్ని సస్యశ్యామలం చేస్తామని తెలియజేశారు. గ్రామంలో మిగిలి ఉన్న సీసీ రోడ్లు పూర్తిచేసి ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు.

## బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా మంచర్ల సదానందం



**మంచిర్యాల,డిసెంబర్08 (సూర్యరేఖ)**బీసీ కులాల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా మంచర్ల సదానందం నియామకమయ్యారు.ఈ మేరకు హైదరాబాదులోని మల్కాజ్గిరి భరత్ నగర్ లో గల రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో బీసీ కులాల ఐక్యవేదిక మంచిర్యాల జిల్లా అధ్యక్షునిగా మంచర్ల సదానందంను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్న ఉత్తర్వుల నియామకపు పత్రాన్ని అందజేశారు.బీసీ కులాలు ఐక్యంగా ఉద్యమాలు నిర్వహిస్తే రాజ్యాధికారం వైపు అడుగులు వేయవచ్చని పలువురు బీసీ మేధావులు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా బీసీ కులాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులుగా నూతనంగా నియామకమైన మంచర్ల సదానందం మాట్లాడుతూ...బీసీ కులాల ఐక్యత,రిజర్వేషన్లు, విద్య ఉద్యోగాలు రాజకీయ ప్రాతినిధ్యం కోసం నిరంతరాయంగా పోరాడుతా నని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా బీసీ డిమాండ్ల సాధన లక్ష్యంగా పంచాయతీ నుండి పార్లమెంటు దాకా మేమెంతో మాకు అంత రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా పనిచేస్తానని తెలియజేశారు.నాపై నమ్మకంతో జిల్లా అధ్యక్షునిగా అవకాశం కల్పించిన ఐలన్నకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సాంప్రదాయ విద్యపై చిన్నారి దశ నుంచే దృష్టి పెట్టాలి









## లిట్టెల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ ప్రిన్సిపాల్ హర్షిత సక్సనా

**రాజేంద్రనగర్,డిసెంబర్08(సూర్యరేఖ)** చిన్నప్పటి నుంచే సాంప్రదాయక విద్యను విద్యార్థులు నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని లిట్టెల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రీస్కూల్ ప్రిన్సిపాల్ హర్షిత సక్సనా వివరించారు.విద్యార్థి దశలోనే ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులు పాల్గొనేలా చొరవ చూపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మణికొండ పరిధిలోని పుప్పాలగూడ బాలాజీనగర్ లోని లిట్టెల్ కడల్స్ ఇంటర్నేషనల్ ప్రీ స్కూల్ లో స్పోర్ట్స్ డే,ఎర్తథాన్-2025 కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి హాజరైన ఆమె చిన్నారులపై పర్యావరణంపై అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ. పిల్లల కోసం కోవిడ్ కాలంలో సైతం ఇంటరాక్టివ్ క్లాసులను ప్రవేశ పెట్టిన ఘనత ఈ పాఠశాలకే దక్కుతుందన్నారు.ఈ స్కూలు స్పోర్ట్స్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు సూర్య నమస్కారం యోగ,సేవ్ వాటర్,రైతు పంటలు,రన్నింగ్,లెమన్ స్పూన్ వంటి సాంప్రదాయబద్ధంగా ఉండే మరెన్నో ఆటల పోటీలు నిర్వహించారు.విద్యార్థులను తమదైన శైలీలో పర్యావరణ విద్య,సాంప్రదాయ విద్యలను నేర్పే బాధ్యతలను తీసుకుంటున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కిమ్స్ హాస్పిటల్స్ డాక్టర్ నితిన్ చావ్లా పాల్గొని విద్యార్థుల తల్లిదండ్రులు,ఉపాధ్యాయుల సమక్షంలో స్కూల్ పిల్లలకు పలు బహుమతులు మెడల్స్ సర్టిఫికేట్స్ తదితర ప్రోత్సాహకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఉర్సు ఉత్సవాలతో మత సామరస్యం






బీఆర్ఎస్ యువ నాయకుడు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,
ఎమ్మెల్సీ రహమత్ బేగ్,లు

**మణికొండ,డిసెంబర్08(సూర్యరేఖ)**ఉర్సు ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు అద్ధం పడుతాయని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి,ఎమ్మెల్సీ రహమత్ బేగ్,లు అన్నారు.బీఆర్ఎస్ మణికొండ మైనారిటీ నాయకుడు మొహమ్మద్ దస్తగిరి నజీర్ జహంగీర్ మౌసిన్,జమీర్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పుప్పాలగూడ పెద్దగుట్టలో ఆదివారం రాత్రి బాబా ఫక్రుద్దీన్ సాహేర్ వర్ధిఉర్సు ఉత్సవాలకు వారు హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. అనంతరం కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ...ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా మత సామరస్యం వెల్లివిరుస్తుందన్నారు.ఇలాంటి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని మత సామరస్యాన్ని చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జహీర్ అజ్జు మోబిన్ మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు కుంబగళ్ళ ధనరాజ్ గుట్టమీది నరేందర్,అందె లక్ష్మణ్‌రావు శ్రీశైలం కందాడ ప్రవీణ్ సుమనళిని మంద నరేష్ ఎర్రోళ్ల నగేష్, శ్యామ్ సుందర్ శేఖర్ తిరుపతి కుంభగళ్ల చిను కరుణాకర్,రఫీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ ఉర్సు కార్యక్రమంలో స్థానిక ప్రజానికంతో పాటు మణికొండ ఖాజాగుడ ఇతర పరిసర ప్రాంతాల నుంచి మూడు వేలకు పైగా హాజరై సహపంక్తి భోజనాలు స్వీకరించారు. ఈ ఉర్సు వేడుకలు సోమవారం రాత్రితో ముగియనున్నట్లు తెలిపారు.

## శ్రీ శ్రీ కళావేదిక శాతాధిక కవి సమ్మేళనంలో కవితల పోటీలో విజేతగా నిలిచిన మౌలాలి

పాల్గొన్న శ్రీశ్రీ కళావేదిక శతాధిక కవి సమ్మేళనం లో జాతీయ అధ్యక్షులు






**సూర్యాపేట,డిసెంబర్08 (సూర్యరేఖ)** :సూర్యాపేటలో 159 వ శతాదిక కవి సమ్మేళనం కోసం ఆన్‌లైన్‌లో దగ్గరమైన దూరాలు బంధాలు బంధుత్వాలు అనే అంశంపై నిర్వహించిన పోటీలో పేరువాంచ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మౌలాలి గెలుపొందారు.ఈ కార్యక్రమం సభావేదికపై మానవతా విలువలే మహోన్నత విలువలు అనే కవితా గానం చేసి సభలో పాల్గొన్న 300 మంది కవులను వినిపించి కార్యక్రమం నిర్వహకులను ప్రశంస పొందారు.పక్కనున్న తల్లిదండ్రులు పిల్లలు వాకే ఇంట్లో వున్నా కానీ మనసులు దూరమవుతున్న కుటుంబ వ్యవస్థ గురించి చాలా చక్కగా తన కవిత ద్వారా కనులకు కట్టినట్లుగా వివరించి దూర దూరంగా నాటి మొక్కలే పరిగిన కొలది దగ్గరవుతుంది. కనీదగ్గరగా వున్నా మనుషులే దూరమవుతున్నారు.ఇటువంటి అనేక మంచి అంశాలను తన కవిత ద్వారా వ్రాసి విజేత గెలుపొందారు.సూర్యాపేటలో నిర్వహించిన కార్యక్రమంలో వివరిస్తూ సాహిత్యం మనుషులను కలేపే వంతేన,మానవత విలువలు నిలిచిన చోటే సమాజం వికసిస్తోందని భావోద్యమంగా వివరించారు.ఈ కార్యక్రమంలో జి.ఈశ్వరి భూషణం,కత్తికొండ ప్రతాప్ శాలువ ప్రశంసాపత్రం జ్ఞాపిక పూలమాలతో ఘనంగా శాత్కరించారు.

# సమర్థవంతంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలి



**కామారెడ్డి,డిసెంబర్08(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ విధులను సమర్థవంతంగా నిర్వహించాలలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అథారిటీ కోరారు. శిక్షణా తరగతుల్లో పలు అంశాలపై జిల్లా పాలనాధికారి ఆశిష్ సాంగ్వాన్ సూచనలు సలహాలు చేశారు.కామారెడ్డి జిల్లా దోమకొండ మండలంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ, మండల ప్రాదేశిక,జిల్లా ప్రాదేశిక రెండవ సాధారణ ఎన్నికలు 2025 నిమిత్తం ప్రిసైడింగ్,సహాయ ప్రిసైడింగ్ అధికారుల శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సోమవారం సందర్శించారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న అధికారులకు కలెక్టర్ పలు కీలక సూచనలు చేశారు.ఎన్నికల సమయంలో ప్రతి అధికారి తన బాధ్యతను నిబద్ధతతో న్యాయం, పారదర్శకత,శాంతి భద్రతలతో నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు.ప్రిసైడింగ్ అధికారులు మొత్తం పోలింగ్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి, ఎటువంటి లోపాలకు తావివ్వకుండా పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ మెటీరియల్ అందుబాటులో ఉన్నాయో లేదో నిర్ధారించుకోవాలని ఓటర్ల సౌకర్యం,క్యూలైన్ల నిర్వహణ శాంతి భద్రత చర్యలు సమర్థవంతంగా అమలు అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవాలని,ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి అధికారి ఖచ్చితంగా పాటించాలని సూచించారు. అనుమతి ఉన్న వారిని మాత్రమే పోలింగ్ కేంద్రాల లోపలికి వెళ్లేందుకు అనుమతించాలని అన్నారు.ఎన్నికల సంఘం రూపొందించిన హ్యాండ్‌బుక్ ను ప్రతీ పీఓ క్షుణ్ణంగా చదివి స్పష్టమైన అవగాహన చేసుకొని పోలింగ్ విధులకు సంబంధించి అన్ని నిబంధనలను పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. పోలింగ్ సమయంలో ఏవైనా అడ్డంకులు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.

## విలేకర్ దమలపాటికి నివాళి

పాల్గొన్న మీడియా,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



**ఖమ్మం.డిసెంబర్08(సూర్యరేఖ)** : సత్తుపల్లి మండలం-రేజర్ల గ్రామానికి చెందిన ప్రముఖ విలేఖరి దమలపాటి సత్యనారాయణ మృతి బాధకరమని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు.ఈ మేరకు ఆయన దమలపాటి సత్యనారాయణ పార్థీవదేహాన్ని సందర్శించి నివాళుర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల ఫ్రంట్ అండ్ ఎలక్ట్రానిక్,మీడియా మిత్రులందరూ పాల్గొని సంతాపం తెలియజేసి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్

**నారాయణపేట,డిసెంబర్08(సూర్యరేఖ)** : ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు అందరు పిఓ,ఓపిఓలు,జోనల్ ఆఫీసర్లు,ఎఫ్ఎస్ టి,ఎస్ఎస్ టి రూట్ ఆఫీసర్లు తమ ఓటును వినియోగించుకోవడానికి ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఉపయోగించవచ్చునీ అదనపు కలెక్టర్ లోకల్ బాడీ స్ సంచిత్ గంగ్వార్ తెలిపారు.ఫేజ్-2లో డ్యూటీ చేసేఫేజ్-2లోని మండలాల్లో ఓటు వేసే ఉద్యోగులకు మాత్రమే ఇది వర్తిస్తుంది.ఈ నెల 14 వ తేదీనఫేజ్-2 ఎన్నికల విధి,దామరగిద్ద మరికల్,ధన్వాడ,నారాయణపేట్- ఈ 4 మండలాలు ఓటరుగా నమోదు చేసుకున్నారు.మండలాలు దామరగిద్ద,ధన్వాడ,మరికల్,నారాయణపేటలో ఈ నెల 9 సంబంధిత ఎంపీడీవో కార్యాలయాలలో తప్పనిసరి తీసుకు రావాలిసిన పత్రాలు నింపబడిన ఫారం -ఎన్నికల విధి నియామకలేఖ,ఏపిక్ కార్డ్ (ఓటరు ఐడీ)-ప్రభుత్వ ఐడీ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించిన తర్వాత,సాధారణ పోల్ రోజు ఓటరు ఓటు వేయడానికి అనుమతించబడరని వివరించారు.మరిన్ని వివరాల కోసం మీ ఎంపీడీవో,పోస్టల్ బ్యాలెట్ల కోసం నోడల్ అధికారిని సంప్రదించాలని, మరిన్ని వివరాలకు 6303617267 లలో సంప్రదించాలన్నారు.

## 13నుంచి17వరకు మల్లికార్జునస్వామి మహొత్సవాలు..



**కామారెడ్డి,డిసెంబర్08(సూర్యరేఖ)**ఈనెల13 నుండి17 వరకు కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో మల్లికార్జున స్వామి కళ్యాణ మహొత్సవాలు ఐదు రోలపాటు అంగరంగ వైభవంగా నిర్వహించను న్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు మల్లికార్జున స్వామి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కొమరవెల్లి ఉత్సవాల తర్వాత అత్యంత వైభవంగా జరిగే తెలంగాణలో కామారెడ్డి జిల్లాలో దేవుని పల్లిలో మల్లికార్జునస్వామి జాతర ఒకటి

## తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,డిసెంబర్08(సూర్యరేఖ)** జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఈనెల 9వ తారీఖున (మంగళవారం)తలపెట్టిన తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం ఉదయం 10 గంటలకు తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, అధికారులు అనధికారులు ప్రజలు అధికసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# తాండూర్‌లో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్





**బెల్లంపల్లి,డిసెంబర్08(సూర్యరేఖ)**రామగుండం పోలీస్ కమీషనరేట్ ఆదేశాల ప్రకారం, మంచిర్యాల డీసీపీ సూచనల మేరకు రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించేందుకు తాండూర్ పోలీసులు ప్రత్యేక ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ కార్యక్రమం బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ ఆధ్వర్యంలో సుభద్రకాలనీ, అంగడి బజార్,రాజీవ్ నగర్ కాలనీ,ఐబి అండర్ బ్రిడ్జి ప్రాంతాలు తాండూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఇతర గ్రామాల్లో జరిగింది.ఫ్లాగ్ మార్చ్‌లో అధికారులు,సిబ్బంది ప్రధాన రహదారులు, గ్రామాలను సర్వే చేశారు. ప్రజలకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్న విశ్వాసాన్ని, చట్టం మరియు శాంతిభద్రతపై భరోసాను కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఎన్నికల సమయంలో అక్రమాలు డబ్బు పంపిణీ బెదిరింపులు ఓటర్లపై ఒత్తిడి వంటి ఏవైనా ఘటనలకు తక్షణమే కఠిన చర్యలు తీసుకుంటామని,ప్రతి ఓటు విలువైనదని, ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించడానికి భద్రతా బందోబస్తులు సక్రమంగా ఏర్పాటుచేస్తున్నట్టు, శాంతియుత వాతావరణంలో స్వేచ్ఛయుత ఎన్నికలు జరగాలని ఓటర్లు ఎలాంటి ప్రలోభాలు లేదా బెదిరింపుల ప్రభావానికి లోనుకాకుండా పోలింగ్ స్టేషన్‌కి రావడం పోలీసులు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు ఏసీపీ బెల్లంపల్లి రవికుమార్, తాండూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ దేవయ్య,తాండూర్ తాసిల్దార్ జోత్స్న ఎంపీడీవో శ్రీనివాస్,ఎస్సైలు కిరణ్ కుమార్ భాస్కర్ రావు,మాదారం ఎస్సై సౌజన్య, భీమిని ఎస్ఐ విజయ,తాండూర్ పోలీస్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు

# నామినేషన్ ల ఉపసంహారణ,ఏక గ్రీవ ఎన్నికల ఫలితాలు పోస్టల్ బ్యాలెట్ల జారీ,వినియోగంపై శిక్షణ

**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్08 (సూర్య రేఖ)** నారాయణపేట జిల్లాలో మూడో విడత ఎన్నికలు జరిగే మక్తల్ ఊట్కూర్ నర్వ మాగనూరు కృష్ణా మండలాలలోని గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహారణ ఏకగ్రీవ ఎన్నికల ఫలితాలు,పోస్టల్ బ్యాలెట్ పేపర్లు,పోస్టల్ బ్యాలెట్ జారీ వినియోగంపై సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు,స్టేజ్-1,స్టేజ్ 2రిటర్నింగ్ అధికారులు(ఆర్ఓఎస్) జోనల్ అధికారులతో శిక్షణ నిర్వహించారు.శిక్షణా కార్యకమాన్ని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పర్యవేక్షించారు.శిక్షణ సందర్భం గా స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్ మాట్లాడుతూ...ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న పొరపాటు తీవ్రమైన సమస్యలకు దారితీసే అవ కాశం ఉన్నందున నామినేషన్ల ఉపసంహారణ ఏకగ్రీవ ఎన్నికల ఫలితాల వెల్లడి,బ్యాలెట్ పేపర్ల పంపిణీ, పోస్టల్ బ్యాలెట్‌ల జారీ,వినియోగం అత్యంత శ్రద్ధతో పారదర్శకంగా నిర్వహించాలని ఆయన తెలిపారు. మూడో విడత ఎన్నికల నామి నేషన్ల ఉపసంహారణ ప్రక్రియను మంగళవారం మధ్యాహ్నం 3 గంటలలోపు పూర్తి చేయాలని ఆదేశించారు.ఇప్ప టికే సింగిల్ నామినేషన్ దాఖ లైన వార్డుల,గ్రామ పంచాయతీల ఫలితాలను జిల్లా ఎన్నికల అధికారి / జిల్లా కలెక్టర్ సిక్తాపట్నా యక్ ఎన్వోసీ ఇచ్చిన తర్వాత ప్రకటించాలని అలాగే నామినేషన్లు ఉపసంహరణ తర్వాత ఒకే సర్పంచి అభ్యర్థి బరిలో ఉంటే నామినేషన్లు ఉపసం హరించుకున్న అభ్యర్థులు ఎలాంటి అంగ, ధన బలం ప్రలోభాలు తమపై లేవని ఆయా అభ్యర్థులతో డిక్లరేషన్ తీసుకుని ఎన్నికల నియమని బంధనలను అనుసరించి ఏకగ్రీవం చేయాలని,అందుకు నోడల్,కమిటి మెంబర్లు,జిల్లా ఎన్నికల అధికారి అనుమతి ఇచ్చిన తర్వాతే ప్రకటించాల్సి ఉంటుందని అదనపు కలెక్టర్ తెలిపారు. నామినేషన్ ల ఉపసంహరణ తర్వాత పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా,గుర్తుల కేటాయిం పు ప్రక్రియను వెంటనే పూర్తి చేసి తహశీల్దార్లకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా ప్రకటన తర్వాత ఆర్వోలు ఇండెంట్ పంపిస్తే జిల్లా కేంద్రం నుంచి పోలింగ్ కు అవసరమైన బ్యాలెట్ బాక్సులు బ్యాలెట్ పేపర్లను ఆయా మండలాల ఎంపీడీవోలు మండల కేంద్రాలకు తీసుకు వస్తారని ఆయన తెలిపారు.ఇక పోస్టల్ బ్యాలెట్ జారీ,వినియోగం గురించి తెలుపుతూ.. రక్షణ దళాల్లో పనిచేస్తున్న సర్వీస్ ఓటర్ల పోస్టల్ బ్యాలెట్లు తప్పనిసరిగా పంపాలని ఆదేశించారు.వారి ప్రస్తుత పని స్థలం చిరునామాలను సేకరించి సంబంధిత స్టేజ్-1ఆర్ ఓఎస్ కి పంపాలని ఆదేశించారు.ఎన్నికల డ్యూటీ లో ఉన్న ఉద్యోగులు ప్రీవెంటివ్ డిటెన్షన్ ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్లు జారీ చేయాలంటే ఫారం-14 ద్వారా ముందస్తు నమోదు తప్పనిసరి ఆయన



స్పష్టం చేశారు.ఈ ఫారం-14సమర్పించిన వారికే పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు.ఎన్నికల డ్యూటీలో ఉన్న ఉద్యోగులు సులభంగా ఓటు వేయడానికి ప్రతి మండలంలో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.పోస్టల్ బ్యాలెట్‌ల జారీ ప్రక్రియ లోఎలాంటి తప్పిదాలు చోటు చేసుకోకుండాజాగ్రత్తగా పనిచేయాలని ఏమైనా సందేహాలు ఉంటే ఎన్నికల హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివి అనుసరించాలని పునర్ఘాటించారు. ప్రత్యక్షంగా ఓటు వేయలేని వారి ఓటు హక్కును రక్షించే ఈ కీలక ప్రక్రియను ఎటువంటి పొరపాట్లు చేయకుండా నిర్వహించడం ప్రతి అధికారికి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు డిఆర్డిఓ మొగు కెలప్ప,జిల్లా వ్యవసాయశాఖ అధికారి జాన్ సుధాకర్,జిల్లా పంచాయతీ అధికారి సుధాకర్ రెడ్డి,ఆయా మండలాల తహసీల్దార్లు,స్టేజ్ 1,2 రిటర్నింగ్ అధికారులు, ఇతర ఎలక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాన్ని అంతం చేద్దాం

**బాల్యవివాహ రహిత జిల్లాగా నారాయణపేట**
**జిల్లా కలెక్టర్ సందేశం..**
**నా ప్రియమైన బాల బాలికలారా..**

**నారాయణపేట జిల్లాప్రతినిధి,డిసెంబర్08 (సూర్యరేఖ)** ఈ రోజు మీకు లేఖ రాయడం నాకు చాలా సంతోషంగా ఉంది.నారాయణపేట జిల్లా విద్యార్థులైన మీరంతా మన దేశానికి గర్వకారణ మన దేశ భవిష్యత్తు మీకలలు మీవిద్య మీధైర్యం ఒక మెరు గైన బలమైన సమాజాన్ని నిర్మిస్తాయనీ జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ తెలిపారు.నేను మీతో ఒక ముఖ్యమైన సమస్య గురించి మాట్లాడాలను కుంటున్నాను.ఆ సమస్య బాల్య వివాహం దురదృష్టవశాత్తు కొంతమంది పిల్లలు పెళ్లికి సిద్ధంగా లేక ముందే వివాహం చేసుకుంటున్నారు. వివాహానికి చట్టబద్ధమైన వయస్సు అమ్మాయిలకు 18సంవత్సరాలు అబ్బాయిలకు 21సంవత్సరాలు ఈ వయస్సు రాకముందే పెళ్లి చేసుకోవడం చట్ట విరుద్ధం సురక్షితం కాదు.ఇది అనేక సమస్యలైన మానసిక ఆరోగ్యం,శారీరక ఆరోగ్యం,కలలను సాకారం చేసుకోలేకపోవడం,విద్య లేకపోవడం వలన నిరక్షరాస్యత,నిరుద్యోగం పెరిగిపోవడం కెరీర్ అవకాశాలు తగ్గిపోవడం లాంటి సమస్యల కు దారితీయవచ్చు.జీవితంలో ఇంత పెద్ద అడుగు వేయడానికి ముందు.ప్రతి బిడ్డ చదువుకోవడానికి ఆడుకోవడానికి స్వేచ్ఛగా ఎదగడానికి అర్హులు. మీవిద్యే మీబలమైన ఆయుధం ఇది మిమ్మల్ని మీ సొంత కాళ్ళపై నిలబడేలా,మంచి నిర్ణయాలు తీసుకునేలా గౌరవంగా జీవించేలా సహాయపడు తుంది.కాబట్టి చదువుకు ఏది అడ్డు రానివ్వకండి! మీ స్నేహితులు,సహవిద్యార్థులు లేదా మీ గ్రామంలోని పిల్లలెవరైనా చట్ట బద్ధ వయస్సు రాకముందే పెళ్ళికి ప్రయత్నిస్తున్నారని మీకు తెలిస్తే దయచేసి గళం విప్పండి.మీరు సమాచారం తెలియజేయాలనుకుంటే ఈ విధంగా చేయవచ్చు. చైల్డ్ హెల్ప్‌లైన్1 098 కి కాల్ చేయండి.ఉపాధ్యా యులకు,తల్లిదండ్రులకు లేదా స్థానిక అధికారుల కు తెలియజేయం డి.మనం అందరంకలిసి నారాయణ పేటలో టను బాల్య వివాహర హిత జిల్లాగా మార్చగలం.ప్రతి అబ్బాయి. మరియు అమ్మాయి బాగా చదువుకొని పెద్ద కలలు కనే, సంతోషంగా మరియు ఆత్మవిశ్వాసంతో జీవించే జిల్లాగా నారాయణపేటను మారుద్దాం. మనమం దరం ఈ ప్రతిజ్ఞ చేద్దాం:"నేను ఎల్లప్పుడూ బాల్య వివాహానికి వ్యతిరేకంగా నిలబడతాను.

నేను దాన్ని ఎప్పుడూ సమర్థించను



లేదా మౌనంగా ఉండను..

నేను నా స్నేహితుల హక్కులు మరియు కలలను రక్షిస్తాను."

మీరంతా మన దేశ భవిష్యత్తు నాయకులు, ఉపాధ్యాయులు వైద్యులు,అధికారులు మరియు ఆవిష్కర్తలు.మిమ్మల్ని మీరు నమ్మండి,మీ విద్యకు విలువ ఇవ్వండి మరియు ఇతరులు కూడా అదే విధంగా చేయడానికి సహాయం చేయండి బాల్య వివాహాన్ని అంతం చేసి,మెరుగైన బలమైన నారాయణపేటను నిర్మించడానికి మనం కలిసికట్టుగా కృషి చేద్దాం..

## ఎవరికి వారే యమునా తీరే..

**నువ్వా!నేనా! అన్నట్టు అభ్యర్థుల ప్రచారాలు..**
**గ్రామాల్లో ఎన్నికల హామీలు..**

**కొల్చారం,డిసెంబర్08(సూర్యరేఖ)** గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గ్రామాల్లో పంచాయతీ ఎన్నికల పోరు మొదలైంది.ఎత్తు పై ఎత్తు హామీలు,ఎటుపోతాయో అభివృద్ధి పనులు ఇది కొల్చారం మండలం సర్పంచ్ అభ్యర్థుల హామీలపై ప్రత్యేక కథనం...ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా సర్పంచ్ అభ్యర్థులు వారి సొంత నిర్ణయాలతో ప్రజలకు హామీలతో మభ్యపెడుతున్నారని స్థానిక సమాచారం..హామీలు సరే అభివృద్ధి వైపు చూస్తారా మరి హామీలు మరిచి ప్రజలను మర్చిపోతారా అనేది ఆసక్తికరంగా మారింది.ఇది కొల్చారం మండలం సర్పంచ్ అభ్యర్థులు హామీల తీరు.కొల్చారం మండల వ్యాప్తంగా కొన్ని గ్రామాలు ఏకగ్రీవం కాగా మరికొన్ని గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.అయితే గ్రామాల్లో ఎన్నడు లేని విధంగా సంబంధాలను కలుపుకుంటూ పలకరింపులు కొనసాగుతూ ఉన్నాయి. అభ్యర్థులు తమ అనుచరులతో ఉదయం నుండి మొదలుకొని రాత్రి వరకు గ్రామాల్లో ప్రచారాలు కొనసాగిస్తూ..ఉన్నారు.మరి కొంతమంది కులాల కట్టుబడుతూ ముందుకు దూసుకుపోతున్నారు.కొంతమంది అభ్యర్థులు పార్టీ పేరుతో ప్రజల ముందుకు వెళ్లి ఓటును ఆశిస్తున్నారు. అభ్యర్థులు తమ అనుచరులు తమ దాటి వెళ్లకుండా ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం,రాత్రి దావత్ లతో గ్రామాలు మునిగిపోతున్నాయి. ఏదేమైనప్పటికీ ఈ స్థానిక ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేసేది ఎవరు అనేది ఆసక్తిగా మొదలుకుంది.అయితే ఈ పంచాయతీ ఎన్నికల్లో ఎక్కువగా యువతనే పాల్గొంటున్నట్లు కూడా సమాచారం ఉంది. ప్రజలు యువత వైపు ..సీనియర్ నాయకుల వైపు.. కొల్చారం మండలంలో కొన్ని గ్రామపంచాయతీలో యువత సీనియర్ నాయకులను లెక్కచేయకుండా వారి సొంత నిర్ణయాలతో ఇండిపెండెంట్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. సీనియర్ నాయకుల మాట వింటారా లేదా అనేది ప్రశ్నిస్తాకంగా మారింది. యువత ఆలోచించండి భవిష్యత్తు చూసుకోండి అని సీనియర్ నాయకులు యువ నాయకులకు బుజ్జగించే ప్రయత్నంలో ఉన్నట్లు సమాచారం.

## కామారెడ్డిలో ట్రాఫిక్ కష్టాలు తీరేది ఎప్పుడు..



**కామారెడ్డి,డిసెంబర్08(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా ఏర్పడినప్పటి నుండి దినదినం అభివృద్ధి చెందుతుంది కానీ మారుమూల గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావాలంటే నరకం అనుభవిస్తున్నారు.జిల్లా కేంద్రం ఏర్పాటు అయినప్పటి నుండి కలెక్టర్ కార్యాలయానికి మరియు ఎస్పీ కార్యాలయానికి ప్రజలు పనిమీద రావాలంటే నరకం చూస్తున్నారు.అసలే ఇరుకైన రోడ్లు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని అశోక్ నగర్ రైల్వే గేట్ దగ్గర మాత్రం ప్రజలు రైలు వచ్చినప్పుడు నరకం అనుభవిస్తున్నారు.అటువైపు వేరే మార్గం లేక ఇదే మార్గం ఉండడంతో ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉంది అలాగే పాత బస్టాండ్ నుండి పోసానిపేట్ గ్రామానికి వెళ్లాలంటే ఇరుకైన రోడ్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.పాత బస్టాండ్ ఇరువైపులా పెద్ద పెద్ద భవనాలు నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారు.దీనితో రోడ్లపైనే మోటార్ సైకిల్ పార్కింగ్ చేయడంతో అటు వెళ్లాలంటే గంటల తరబడి వేచి చూడవలసి వస్తుంది.దీనికి తోడు ఇదే మార్గంలో రెండు సినిమా హాలు ఉండడంతో ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుంది.ఇప్పటికైనా సంబంధిత అధికార పార్టీ నాయకులు మానవత ద్రుపతపుతో ఆలోచించి పాత బస్టాండ్ నుండి అశోక్ నగర్ రైల్వేగేట్ వరకు రోడ్డు వెడల్పు చేసి ప్రజల కష్టాలు తీర్చాలని పోసానిపేట ఇస్రోజివాడి గిద్ద రంగంపేట గ్రామ ప్రజలు అధికార పార్టీ నాయకులను కోరుతున్నారు.అలాగే ఇందిరా గాంధీ స్టార్చ్ నుండి పొట్టి శ్రీరాములు విగ్రహం వరకు రోడ్డు కిరువైపులా ఉన్న మడిగలను తొలగించి ట్రాఫిక్ అంతరాయం కలవకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.కామారెడ్డి శాసనసభ్యులు తన సొంత ఇల్లు రోడ్డుకు అడ్డంగా ఉందని స్వయంగా తన సొంత ఇల్లును కూల్చివేశారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి..అభివృద్ధి చేసి చూపిస్తా..

**పైతర బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి రవితేజరెడ్డి**



**కొల్చారం,డిసెంబర్08(సూర్యరేఖ)** అభివృద్ధికి పట్టం కడతానని,అభివృద్ధి చేసి చూపిస్తానని కొల్చారం మండలం పైతర గ్రామ బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి యాబన్నగారి రవితేజరెడ్డి అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...గ్రామస్తులు సహకారం అందిస్తే..గ్రామ అభివృద్ధిని జిల్లాలోని ఆదర్శ గ్రామంగా చేసి చూపిస్తానన్నారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని తప్పకుండా పరిష్కరించుతానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుండి వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేస్తానన్నారు.నాపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించాలని వేడుకున్నారు.

# కామారెడ్డి జిల్లాలో అంతా కల్తీమయం




**కామారెడ్డి,డిసెంబర్08(సూర్యరేఖ)** కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా తినే పండ్లు కూరగాయలు నిత్యవసర పదార్థాలు కల్తీ బారిన పడుతున్నాయి. అక్రమార్కుల కక్కుర్తి కారణంగా పాలు నీళ్లు కూడా విషంగా మారి ప్రజల ఉసురు తీస్తున్నాయి లీజిల్లాలో కల్తీ మాయగాళ్లు అన్ని పదార్థాలను ఉషమయం చేస్తున్నారు.ఎవరు ఊహించని పద్ధతిలో ఆహార పదార్థాలు కల్తీ చేస్తూ ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.పండ్ల విగ్రహాలు జరిపే చోట పండ్లపైకి రసాయన చేరుతున్నాయి.ఎక్కువ కాలం నిల్వ చేసేందుకు త్వరగా పక్వానికి వచ్చేలా చేసేందుకు ప్రమాదకర రసాయనాలు వినియోగిస్తున్నారు.జిల్లాలో నిత్యం వంటల్లో వాడే నూనె మరి ప్రమాదకరంగా కల్తీ చేస్తూ ఉన్నారు. చనిపోయిన జంతు కాలేబారాల నుంచి నూనె తీసి మంచి నూనెలో కలిపి విక్రయిస్తుంటారు.ప్రముఖ బ్రాండ్ల పేరుతో దొంగ మార్గంలో మార్కెట్లోకి ప్రవేశపెట్టి జేబులు నింపుకుంటున్నారు.ఇలా చేయడం వల్ల తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని అత్యాశపరుల వల్ల ప్రజల ఆరోగ్యాలు తీవ్రంగా నష్టపోతున్నాయి.ఇక వీటితో పాటే కారం పసుపు వెల్లుల్లి పేస్టు ఇలా ఎన్నో నిత్యం వంటల్లో వాడే ఆహార పదార్థాలు కల్తీ బారిన పడుతున్నాయి. కామారెడ్డి జిల్లా కేంద్రంలో సిరిసిల్ల రోడ్డు కిరువైపులా మిర్చి కాంపౌండ్లు ఏర్పాటు చేశారు ప్రతిరోజు ఆ రోడ్డు వైపు వేలాదివాహనాలు వెళ్తూ ఉన్నాయి.వాహనాలు వెళ్ళేటప్పుడు దుమ్ము ధూళి మిర్చి కాంపౌండ్ లోకి వెళ్లి మిరపకాయలపై పడిన వాటిని పట్టి కారం చేసి ప్రజలకు అమ్ముతున్నారు.ఈ కారం తిన్నప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. ఇంత జరుగుతున్న ఫుడ్ ఇన్స్పెక్టర్ మాత్రం తనిఖీలు చేసిన దాఖలు లేవు.ఇప్పటికైనా ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలని కామారెడ్డి జిల్లా ప్రజలు కోరుచున్నారు.

# శీలం భూపాల్ రెడ్డి మృతి తీరని లోటు





**శీలం భూపాల్ రెడ్డి దశదినకర్మలో ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్,పలువురు ప్రముఖులు**

**రాజేంద్రనగర్,డిసెంబర్08(సూర్యరేఖ)** నిరంతరం ప్రజల సమస్యల పరిష్కారం..ప్రజల్లో ఉంటూ వారికి బాసటగా నిలిచే గొప్ప వ్యక్తి దివంగత శీలం భూపాల్ రెడ్డి అని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్,బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి,లు అన్నారు.రాజకీయంగా న్యూట్రల్ గా ఉంటూనే ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతర శ్రమజీవిలాపని చేశారని గుర్తు చేశారు. సోమవారం ఆయన దశదినకర్మను సియారా ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూపాల్ రెడ్డి అందరితో ఆత్మీయంగా ఉండేవాడని గుర్తు చేశారు.ఆకస్మికంగా మృతి చెందడం బాధ కలిగించిందని తెలిపారు.గగన్ పహాడ్



బస్తీలో ఏదైనా సమస్య అంటే నిత్యం పోలు చేసి చేయించుకున్నంత వరకు వదిలేవాడు కాదని ప్రజల కోసం నిరంతరం పాటుపడే వ్యక్తి శీలం భూపాల్ రెడ్డి అని కొనియాడారు.ఆయన అకాల మరణం తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సూరెడ్డి కృష్ణారెడ్డి,దివంగత శీలం భూపాల్ రెడ్డి కుమారులు శీలం వెంకటరెడ్డి,శీలం తిరుపతిరెడ్డి,శీలం సుధాకర్ రెడ్డిలతోపాటు సూరెడ్డి కర్ణాకర్ రెడ్డి సూరెడ్డి సాయిరెడ్డి శీలం జగన్మోహన్ రెడ్డి ధనంజయరెడ్డి, పట్లోళ్ల శ్రీధర్ రెడ్డి,ఔరాడి రమేష్, వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# నేడు ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేంత వరకు మద్యం దుకాణాలు బంద్

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం,డిసెంబర్08(సూర్యరేఖ)** :మూడు విడతలుగా గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని ఆయా మండలాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. డిసెంబర్ 11 న జరిగే మొదటి విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 9 వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 11న ఎన్నికలు ముగిసి ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లడించే వరకు కొణిజర్ల రఘునాథపాలెం వైరా బోనకల్ చింతకాని మధిర ఎర్రుపాలెం మండలాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలన్నారు.అదే విధంగా డిసెంబర్ 14 న జరిగే రెండో విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 12 వ తేదీన సాయంత్రం 5 గంటల నుండి డిసెంబర్ 14న ఎన్నికలు ముగిసి,ఓట్ల లెక్కింపు,ఫలితాలు వెల్లడించే వరకు కామేపల్లి ఖమ్మం రూరల్ కూసుమంచి ముదిగొండ నేలకొండపల్లి,తిరుమలాయపాలెం మండలాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని సీపీ అన్నారు.డిసెంబర్ 17 న జరిగే మూడో విడత ఎన్నికలకు సంబంధించి డిసెంబర్ 15 వ తేదీన సాయంత్రం 5 గంటల నుంచి డిసెంబర్ 17న ఎన్నికల ముగిసి,ఓట్ల లెక్కింపు,ఫలితాలు వెల్లడించే వరకు ఏన్కూరు,కల్లూరు పెనుబల్లి సత్తుపల్లి




తల్లాడ వేంసూర్ సింగరేణి మండలాల్లో మద్యం విక్రయాలను నిలిపివేయాలని సీపీ తెలిపారు. మద్యం దుకాణాలతో పాటు ఆయా తేదీలలో ఆయా మండలాల్లో వైన్ షాపులు బార్లు, మద్యం సరఫరా చేసే రెస్టారెంట్లు, మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు.ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలుచోటు చేసుకుండా పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా ముందస్తు చర్యలలో భాగంగా మూసివేయాలని ఆయన సూచించారు.నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామనీ హెచ్చరించారు. నిబంధనలు పాటిస్తూ ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ కోరారు.

## ఘనంగా తెలంగాణ తల్లి అవతరణ ఉత్సవ కార్యక్రమాన్ని చేపట్టాలి..

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్,డిసెంబర్08(సూర్యరేఖ)** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆర్ అండ్ బి అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రతి సంవత్సరం డిసెంబర్ 9న అధికారికంగా నిర్వహించే తెలంగాణతల్లి అవతరణ ఉత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం10 గంటలకు ఐడిఓసి కార్యాలయంలో తెలంగాణతల్లి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసీసీ) నిబంధనలు అమల్లో ఉన్న నేపథ్యంలో నిబంధనలు పాటిస్తూ ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అన్ని శాఖల అధికారులు,సిబ్బంది తెలంగాణ తల్లివిగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్,ఆర్ అండ్ బిఈఈ వేణు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సందర్భంగా సిబ్బందికి వేతనంతో కూడిన సెలవు

**జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**దుకాణ,వ్యాపార,వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులు,ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగులు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**



**ఖమ్మం,డిసెంబర్08(సూర్యరేఖ):** పంచాయతీ ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే ప్రభుత్వ,ప్రైవేట్ ఉద్యోగులు వాణిజ్య సంస్థ,దుకాణం,వ్యాపార సంస్థలలో పనిచేసే కార్మికులకు పోలింగ్ రోజున వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మొదటి దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో పోలింగ్ కోసం ఉపయోగిస్తున్న కార్యాలయ,విద్యా సంస్థల భవనంలో ఉన్న సిబ్బందికి,విద్యార్థులకు ఎన్నికల ముందు రోజు డిసెంబర్ 10న,అలాగే రెండవ దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 13న,మూడో దశ పోలింగ్ జరిగే ప్రాంతాల్లో డిసెంబర్ 16న లోకల్ హాలిడే,ఎన్నికల రోజున ఎన్నికలు జరిగే ప్రాంతాలలో స్థానికంగా సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు. దుకాణ వాణిజ్య సంస్థల యజమానులకు,వ్యాపార సంస్థల యజమానులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల సందర్భంగా తమ దుకాణ,వ్యాపార,వాణిజ్య సంస్థల్లో పని చేస్తున్న కార్మికులకు,ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులకు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్..





**బెల్లంపల్లి,డిసెంబర్08(సూర్యరేఖ)** బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలో సోమవారం 2022-23,2023-24 విద్యా సంవత్సరాలకు సంబంధించిన అకాడమిక్ ఆడిట్ నిర్వహించబడింది. చెన్నూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. పట్వర్ధన్,సీనియర్ ఫిజిక్స్ లెక్చరర్ కిషోర్ కుమార్ అడ్వైజర్లుగా విభాగాల వారీగా రికార్డులను పరిశీలించారు. అకాడమిక్ ప్లానింగ్, విద్యార్థుల ఉత్తీర్ణత,విభాగాల కార్యక్రమాల నిర్వహణ కళాశాల పరమైన మొత్తం రికార్డులను వివరంగా పరిశీలించినట్టు ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.సాయంత్రం ఏర్పాటు చేసిన ఎగ్జిట్ మీటింగ్లో అవసరమైన సూచనలు,సలహాలు అడ్వైజర్లు వెల్లడించా రు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు సూపరింటెండెంట్ బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



# గతేడాది ఎంగేజ్‌మెంట్.. ఇప్పుడు బంధాన్ని బయటపెట్టారు

హీరోయిన్ సమంత.. గతవారం పెళ్లి చేసుకుంది. దర్శకుడు రాజ్‌తో కొత్త జీవితాన్ని ప్రారంభించింది. వీళ్లిద్దరికీ గతంలోనే వేర్వేరుగా వివాహాలు జరిగాయి కానీ కొన్నాళ్లకు విడాకులు తీసుకున్నారు. ఇప్పుడు ఒక్కటయ్యారు. ఈ విషయం పక్కనబెడితే మరో తెలుగు హీరోయిన్ కూడా ఇప్పుడు ఆల్రెడీ పెళ్లయిన ఓ వ్యక్తితో ప్రేమలో ఉంది. ఇప్పుడు పెళ్లికి సిద్ధమైంది. ఈ మేరకు తమ బంధాన్ని అధికారికంగా వెల్లడించారు! తెలుగు కుటుంబంలో పుట్టిన సునయన.. 'కుమారి %జం% కుమారి' అనే సినిమాతో నటిగా కెరీర్ ప్రారంభించింది. తర్వాత సమ్ థింగ్ స్పెషల్, 10%ష్త్ర% క్లాస్, పగలే వెన్నెల, మిస్సింగ్ తదితర చిత్రాల్లో నటించింది. అయితే టాలీవుడ్‌లో పెద్దగా గుర్తింపు రాకపోవడంతో తమిళంలో ట్రై చేసింది. ఈమెకు హిట్స్ పడ్డాయి. రీసెంట్ టైంలో అయితే శ్రీ విష్ణు 'రాజ రాజ చోర'లో నటించింది. ఈ ఏడాది వచ్చిన 'కుబేర' మూవీలో నాగార్జున పాత్రకు భార్యగా కనిపించింది. అసలు విషయానికొస్తే.. గతేడాది జూన్‌లో తనకు నిశ్చితార్థం జరిగిన విషయాన్ని హీరోయిన్ సునయన బయటపెట్టింది. సోషల్ మీడియాలో ఓ ఫొటో పోస్ట్ చేసింది. కాకపోతే కాబోయే వ్యక్తి ఎవరనేది రివీల్ చేయలేదు. కొన్నాళ్లకు రూమర్స్ వచ్చాయి. యూఏఈకి చెందిన యూట్యూబర్ ఖలీద్ అల్ అమేరీతో ప్రేమలో ఉందని టాక్ వినిపించింది. కాకపోతే దీన్ని సునయన ఎప్పుడు ధ్రువీకరించలేదు. తాజాగా ఖలీద్.. సునయతో బంధాన్ని పబ్లిక్ చేశాడు. ఖలీద్ పుట్టినరోజు రెండు రోజుల క్రితం జరగ్గా.. సునయనతో కలిసి సెలబ్రేట్ చేసుకున్నాడు. చేతులు పట్టుకుని తీసుకున్న ఓ సెల్ఫీని కూడా ఖలీద్.. తన ఇన్ స్టాలో పోస్ట్ చేశాడు. దీంతో గతేడాది వచ్చినవి రూమర్స్ కాదు నిజమేనని క్లారిటీ వచ్చేసింది. ఇప్పుడు రిలేషన్ బయటపెట్టారంటే త్వరలో పెళ్లి చేసుకుని గుడ్ న్యూస్ చెబుతారేమో? ఖలీద్ విషయానికొస్తే.. యూఏఈకి చెందిన యూట్యూబర్ ఇతడు. సలామా అనే యూట్యూబర్‌ని 2007లో పెళ్లి చేసుకున్నాడు.



# తగ్గని మెరుపులు.. లాంగ్ గ్యాప్ తర్వాత కియారా అద్వానీ బ్యాక్ టు షూట్

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని ముద్దుగుమ్మల్లో ఒకరు కియారా అద్వానీ భరత్ అనే నేను, వినయ విధేయ రామ సినిమాలతో టాలీవుడ్‌లో మెరిసింది. హిందీలో వన్ ఆఫ్ ది లీడింగ్ భామల్లో ఒకరిగా కొనసాగుతున్న ఈ ముద్దుగుమ్మ తన కోస్టార్, బాలీవుడ్ యాక్టర్ సిద్దార్థ్ మల్హోత్రాను పెళ్లి చేసుకున్న విషయం తెలిసిందే. కియారా-సిద్దార్థ్ కపుల్ ఈ ఏడాది జులై 15న పండంటి కూతురుకు స్వాగతం పలికారు. ప్రెగ్నెన్సీ, డెలివరీ కారణంగా చాలా కాలంగా మేకప్ వేసుకోని ఈ బ్యూటీ మళ్లీ కెమెరా ముందు ప్రత్యక్షమైంది. కియారా అద్వానీ ఆఫ్ షోల్డర్ షర్ట్, షార్ట్స్‌లో షూటింగ్ లొకేషన్‌కు వచ్చింది. పొట్టి డ్రెస్‌లో హొయలు పోతూ కెమెరాకు స్టన్నింగ్ ఫోజులిచ్చింది. ప్రస్తుతం కియారా అద్వానీ కన్నడ, ఇంగ్లీష్ బైలింగ్యువల్ డ్రామా టాక్సిక్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. కియారా అద్వానీ కూతురు పుట్టిన తర్వాత కూడా మునుపటిలా మెస్మరైజింగ్ లుక్‌లో కనిపిస్తున్న స్టిల్స్, విజువల్స్ నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.



# ఇంత అమాయకంగా ఎలా ఉంటారు?

## ప్రభాస్‌పై పాయల్ ప్రశంసలు

మంగళవారం బ్యూటీ పాయల్ రాజ్‌పుత్‌కు టాలీవుడ్‌లోనూ ఫుల్ క్రేజ్ ఉంది. ఆర్ఎక్స్100 మూవీతో ఫేమ్ తెచ్చుకున్న ముద్దుగుమ్మ.. మంగళవారం మూవీతో సూపర్ హిట్ కొట్టేసింది. గతేడాది రక్షణ చిత్రంలో కనిపించిన భామ.. తెలుగు, తమిళ చిత్రాల్లో నటిస్తోంది. తాజాగా పాయల్ రాజ్‌పుత్ నెట్టింట చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఎవరైనా అంత అమాయకంగా ఎలా ఉండగలరు? అంటూ రెబల్ స్టార్ ప్రభాస్ ఫోటోలను షేర్ చేసింది. సినీ ఇండస్ట్రీ మనల్ని చాలా కఠినంగా మార్చుతుంది.. అంతేకాదు మంద చర్మం గలవారిగా మార్చేస్తుంది. అయినప్పటికీ ఈ వ్యక్తి మాత్రం ఇప్పటికీ సిగ్గుపడతాడు.. అతని సిగ్గువల్ల చాలా తక్కువ మాట్లాడతాడు. ఎందుకంటే అతను అంత ముద్దుగా ఉంటాడా? దేవుడు అతన్ని దీవించునుగాక.. అంటూ ప్రభాస్ సో క్యూట్ తెగ పొగుడుతూ ట్వీట్ చేసింది ముద్దుగుమ్మ. ఇది కాస్తా వైరల్ కావడంతో నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



# నా చేతుల్లో లేదు.. అయినా నాపై ట్రోలింగ్..

కృతీ శెట్టి.. హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఫస్ట్ సినిమాకే టాలీవుడ్ సెన్సేషన్ అయింది. ఉప్పెన మూవీతో అందరి దృష్టిని ఆకర్షించింది. వరుస అవకాశాలు రావడంతో యంగ్ హీరోలతో జోడీ కట్టింది. అయితే తెలుగులో తన క్రేజ్‌ను, సక్సెస్‌ను అలాగే నిలబెట్టుకోలేకపోయింది. దీంతో కోలీవుడ్‌కు షిఫ్ట్ అయింది. ప్రస్తుతం అక్కడ మూడు సినిమాలు చేస్తోంది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనపై జరిగే ట్రోలింగ్ గురించి చెప్తూ కన్నీళ్లు పెట్టుకుంది. కృతీ శెట్టి మాట్లాడుతూ.. నేను చాలా సున్నితమైన వ్యక్తిని.. అమ్మ లేకుంటే నేను ఇండస్ట్రీలో ఉండేదాన్నే కాదు. చిన్న వయసులోనే నేను చాలా విషయాలు ఫేస్ చేశాను. సోషల్ మీడియాలో నాపై ట్రోలింగ్, ద్వేషం చూసి నాకు చాలా బాధేసింది. ఇక్కడ ఏవీ మన చేతుల్లో ఉండవు. అయినా సరే మనల్నే నిందించినప్పుడు ఇంకా ఎక్కువ బాధేస్తుంది. అప్పుడు అమ్మ అండగా నిలబడి.. నీ వల్ల అయినదానికన్నా ఎక్కువే కష్టపడుతున్నావు అని ధైర్యం చెప్పేది. ఒకానొక సమయంలో నాపై నేను నమ్మకం కోల్పోయాను. నిజ జీవితంలో నన్నెవరైనా కామెంట్ చేసుంటే పట్టించుకునేదాన్ని కాదు. కానీ కెరీర్‌లో ఇలాంటి కామెంట్స్ వినేసరికి తట్టుకోలేకపోయాను. అప్పుడు ఫ్రెండ్స్ నేను బాధపడనీయకుండా నాతోనే ఉన్నారు. నేను హ్యాపీగా ఉండేలా చూసుకున్నారు అంటూ కృతీ శెట్టి (%ఖతీఙ్త్రఱ వాష్ట్రవ్ఎ%) కన్నీళ్లు పెట్టుకుంది.

Ediited Printed & Published Mekkonda Premraj on behalf MPR publications and Printed RNI NO:TELTEL/ 2023/89546 Cell No.9397303326,